THE ANDHRA PATRIKA-MADRAS.

సిద్ధముగ నున్నవి! సిద్ధముగ నున్నవి!
రా జూ - పే దా
(మార్క్ ట్వేన్) వెల రు. 2-0-0
అనువాదం : నండూరి రామమోహనరావు.
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

అమ్మకమునకు సిద్ధముగా ఉన్నవి
అలెగ్జాండర్ డ్యూమా రచించిన
కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో
(మొదటి, రెండవ భాగములు)
అనువాదం : మూరంపూడి సీతారాం.
ఒక్కొక్క భాగము వెల 3-8-0
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

Regd. No. M, 1118 సంపుటం 39. సంచిక 134 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. గురువారం 14-8-1952 వెల 1 అణాలు. హాలీ 0-1-2.

పార్లమెంటు ప్రజాప్రతినిధి సభ బడ్జెట్ సమావేశం సమాప్తి

'200 ఎకరాలకు మించిన భూపరతి ఎవరికీ వుండదు'

ఈజిప్టులో సంస్కరణలపై నగీబ్ వివరణ: ప్రాచ్యరాజ్యాలతో మైత్రిపై ప్రధాని ప్రకటన

కైరో, ఆగస్టు 11: ఈజిప్టు నూతన ప్రధాని అలీ మెహర్ పాషా నేడిచ్చిన పత్రికావిలేఖరులతో ప్రసంగిస్తూ, ఇండియా మొదలైన ప్రాచ్యదేశాలతో అత్యంతసన్నిహితమై సౌహార్ద పూరితమైన సంబంధాలను నెలకొల్పుకోవానికి ఈజిప్టు కృషి చేయగలదని ఉద్ఘాటించారు.

ఈజిప్టు విదేశాంగ విభాగం అంతా ఈ లక్ష్యసాధనకు అనువుగా పంతరించబడుతుంది.

అరబ్ దేశాల సమైక్యత కోసం కూడా తన ప్రభుత్వం కృషిచేయగలదనీ, అసలు ఇందునిమిత్తం దేశంలో మొట్టమొదటగా ఉద్యమం ప్రారంభించినవారిలో తాను ఒకణ్ణనీ ఆయన అన్నారు.

ఇండియా పాకిస్తాన్లతోనే కాక యావత్తు ప్రాచ్యప్రపంచంతోను ఈజిప్టుకు గల మైత్రీ సంబంధాలను పటిష్టం చేయటం అన్నది ప్రభుత్వ కార్యక్రమంలో ప్రధానాంశం అయివుంటుంది. ఒక ఇజ్రేల్ సమస్య వున్నప్పటికీ ఈ విషయంలో తాము అవలంబించవలసిన సమగ్రవిధానం ఏమిటో అరబ్ రాజ్యాలు లోగడనే నిర్ణయించుకున్నాయి.

ఆంగ్లో-ఈజిప్షన్ వివాద, మధ్య ప్రాచ్యరక్షణ సమస్య వీటిని గూర్చి ప్రస్తావిస్తూ, ఈ సమస్యలు ప్రస్తుతం ప్రభుత్వపరిశీలనలో వున్నాయనీ, అనతికాలంలోనే వీటినిగురించి తాము కచ్చితమైన ప్రకటన చేయగలవని అన్నారు.

అనంతరం ఈజిప్టు ఆంతరంగిక వ్యవహారాలను గూర్చిన ప్రసక్తి తెచ్చి, అవినీతిని లంచగొండితనాన్ని నిర్మూలించటం ఆర్థిక సామాజిక సంస్కరణలను ప్రవేశపెట్టటం, ఈ రెండు కార్యక్రమాలను ప్రభుత్వం ఏకకాలంలో సాగించడానికి కృతనిశ్చయులై వున్నదని ఆయన వెల్లడిచేశారు.

ఫరూక్ను సాధారణపౌరుని హోదాలో ఈజిప్టుకు మళ్లీ తిరిగి రానివ్వబచ్చునా లేదా అన్నవిషయం ప్రభుత్వం యింకా ఆలోచించలేదనీ, ప్రస్తుతం ఆయనను అలాతిరిగి రానివ్వాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఎంతమాత్రం లేదనీ, అలీమెహర్ స్పష్టం చేశారు.

ఫరూక్ రాజుకు విండ్సర్ ప్రభువుతో బోలిక లేవటం సమంజసం కాదని ఆయన మందలించారు. ఫరూక్ స్వంత ఆస్తిఅంతా ప్రస్తుతం ఈజిప్టు ప్రభుత్వం ఆధీనంలో వుందనీ, ఈ ఆస్తిని ఏం చెయ్యాలి అనేవిషయం గురించి ప్రభుత్వం విచారణ జరుగుతున్నదనీ, ఆయన వెల్లడిచేశారు.

లండన్లోని ఈజిప్షన్ రాయబారి అబ్దుల్ ఘనీ అమీద్ను ఏదైనా ఒక ఆసియా దేశానికి నియమించటం అవుతుందని అలీ కియ్ తెలియజేశాడు.

జనరల్ నగీబ్ ప్రకటన

ఈజిప్షన్ సర్వసేనాని జనరల్ నగీబ్ నేడిచ్చిన, ప్రధాన మంత్రి అలీ మెహర్ తో 80 నిమిషాల సేపు సంప్రతింపులు జరిపిన అనంతరం, పత్రికావిలేఖరులతో ప్రసంగిస్తూ, తనకూ అలీ మెహర్ ప్రభుత్వానికి మధ్య అన్ని విషయాలలోను ఏకీభావం కుదిరినట్లు వ్యక్తం చేశారు.

దేశంలో ప్రవేశ పెట్టవలసిన వ్యవసాయ సంస్కరణలను గూర్చి, జనరల్ నగీబ్ ఈవేళ ప్రధానమంత్రి అలి

(2-వ పేజీ చూడుడు)

కొత్త పన్నులపై అసెంబ్లీ చర్చ

—(o)—

సెప్టెంబరు 22 మొదలు జరిగే సూచన

మదరాసు, ఆగస్టు 13:- కొత్త పన్నులకు సంబంధించిన కొన్ని బిల్లులను పరిశీలించుటకు మదరాసు అసెంబ్లీ సెప్టెంబరు 22 తేదీన సమావేశం కాగలదని తెలుస్తున్నది.

25 వతేదీ వరకు సమావేశమై వాయిదావడి మరల అక్టోబరు మొదటివారంలో సమావేశం కాదలదారు.

అక్టోబరు 1 నుండి ప్రభుత్వం కొన్ని పన్నులను వసూలు చేసుకొనుటకు వీలుగ కొన్ని పన్నులను వెంటనే అమలు జరిపే నిమిత్తం సెప్టెంబరు 22 తేదీ నుండి మూడురోజులు సమావేశమై వాయిదావడి మరల దసరా అనంతరం సమావేశం కాగలదని తెలుస్తున్నది.

డిటెన్షన్ చట్టసవరణ బిల్లుకు స్టేట్స్ కౌన్సిల్ ఆమోదం

దౌర్జన్య మనస్తత్వం పోనంతకాలం ఈ శాసనం తప్పదని చర్చకు కట్జూ సమాధానం

న్యూఢిల్లీ, ఆగస్టు 11 - ప్రివెంటిటివ్ డిటెన్షన్ (రెండవ సవరణ) బిల్లును కౌన్సిల్ ఆఫ్ స్టేట్సు సభవారు నేడు 101-23 వోట్లతో ఆమోదించారు.

అధ్యక్షుడు అనుమతించిన మీదట భారతప్రభుత్వం గజెట్టులో ప్రకటించిన తేదీన బిల్లు అమలులోకి వస్తుంది.

బిల్లు మూడవ పాఠంపై జరిగిన చర్చకు హోంశాఖమంత్రి డా॥ కట్జూ సమాధానమిస్తూ ఇలా అన్నారు: "శాసనాలను ధిక్కరించాలని ప్రజలను ప్రేరేపించేవారు దేశద్రోహులు. శాసనాలను ధిక్కరించేహక్కు తమకున్నదనే మన స్తత్వము, దౌర్జన్యాలు చేసే మన స్తత్వాను ఉన్నంతకాలము ఈచట్టం శాసనగ్రంథములోవుండాల్సి వస్తుంది. పదేండ్లయినా ఈ చట్టం శాసనగ్రంథంలో వుండాల్సి వస్తుంది. పరిహారంలేకుండా గాని, బహుస్వల్ప పరిహారం యిచ్చిగాని భూస్వాములనుండి భూములు లాక్కునే చట్టాలను పార్లమెంటు చేయవచ్చు. కాని అట్టి చట్టం చేయబడనంతవరకు భూస్వాములకు న్యాయరక్షణం అవసరము. శాసనాలను ధిక్కరించేహక్కు ప్రజలకు కలదని కొందరుముండి వ్యక్తులు ప్రచారము చేయుడాన్ని ప్రభుత్వం యెంతమాత్రమూ సహించదు. దేశంలో శాంతి యేర్పడుతున్నట్లు కనిపించితే దౌర్జన్యానికి పురికొల్పడము, శాసనాలను ధిక్కరించాలని ప్రోత్సహించడము అంతమవుతున్నట్లు కనిపిస్తే, ఈ శాసనం అనవసరమనితోస్తే మా పక్షం కంటే ఎక్కువగా సంతోషించేవారు వుండరు. అప్పుడు ఈబిల్లును రద్దు చేయవచ్చును.

సవరణల నిరాకరణ

బిల్లుపై క్లాజువారీ చర్చ జరిగినప్పుడు కమ్యూనిస్టుల సవరణల నన్నిటిని సభవారు నిరాకరించి డిటెన్షను కాలమునకు సంబంధించిన బిల్లును ఆమోదించారు. మూడు నెలలకంటె యెక్కువ కాలం నిర్బంధంలో వుంచగూడదని, ఇప్పుడు జైళ్లలోవున్న డిటెన్యూలను వచ్చే అక్టోబరు 31 వ తేదీ జనవరిలో విడుదల చేయాలని కమ్యూనిస్టులు సవరణ ప్రతిపాదించారు. క్రొత్త విషయజాలమును ఆధారంచేసుకనే కొత్త నిర్బంధాలు చేయాలని, ఒక నిర్బంధం పూర్తిఅయిన 6 నెలలలోపుగా కొత్తడిటెన్షను చేయకూడదని కమ్యూనిస్టులు సవరణ ప్రతిపాదించారు. ఈ చట్టాన్ని అమలు చేసే ప్రాంతాన్ని కాలాన్ని పరిమితం చేయాలనే సవరణలనుగూడా కమ్యూనిస్టులు ప్రతిపాదించారు. హోంశాఖ మంత్రి ఈ సవరణలను ప్రతిఘటించినతరువాత సభవారు సవరణలను నిరాకరించారు. బిల్లు చట్టమయిన తరువాత చర్చనుండి ఉత్పన్నమయిన అంశాలనన్నిటిని రాష్ట్రీయ ప్రభుత్వాలకు తెలియజేస్తాను అని హోంశాఖ మంత్రిసభవారికి వాగ్దానం చేశారు. పార్లమెంటుచేసిన చట్టాన్ని కమ్యూనిస్టులు 'నల్లబిల్లు' అని అనడం పార్లమెంటుకు అవమానకరమని ఈ బిల్లు తమకు యిష్టంలేకపోతే వోట్లను ఎన్నికలలో తమ అసమ్మతి తెలుపవచ్చునే గాని, చట్టం అమలులోవున్నంతవరకు దాన్ని శిరసావహించాలని హోంమంత్రి అన్నారు సభవారు సవరణలన్నిటిని నిరాకరించి రెండవ పాఠాన్ని పూర్తిచేశారు.

మూడవ పాఠంపై చర్చ

బిల్లును ఆమోదించాల్సిందని తరువాత హోంశాఖమంత్రి ప్రతిపాదించారు. శ్రీ బి. సి. ఘోష్ గారు మాట్లాడుతూ 'ఈబిల్లు అవసరమని ప్రభుత్వంవారు ఋజువు చేయలేదు. తెలంగాణా విషయమై ప్రభుత్వం అశ్చర్యకరమైన ప్రకటన చేసింది. ఆయుధాలను దాచుకొన్నవారిని పట్టుకోడానికి ప్రివెంటివ్ డిటెన్షనుచట్టం అవసరమాకి అవసరమైతే అది ప్రభుత్వ అసమర్థతను చెల్లడిస్తున్నది' అని అన్నారు.

శ్రీ ఎస్.పి. సాన్గానా (కాంగ్రెసు) బిల్లును సమర్థించారు.

శ్రీ ముజందార్ (కమ్యూనిస్టు - బెంగాలు) మాట్లాడుతూ 'ప్రస్తుత సాంఘిక-ఆర్థిక వ్యవస్థ రద్దు కావలసివున్న

(2-వ పేజీ చూడుడు)

పర్షియన్ సూపెగనులపై హక్కుకు జర్మన్ ప్రయత్నాలు

రాజధాని టెహరాన్లో సైనిక శాసనం రద్దు: ఇటలీకి 2 లక్షలటన్నులనూనె రవాణాసన్నాహాలు

టెహరాన్, ఆగస్టు 12: పర్షియా ముఖ్య పట్టణమైన టెహరాను నగరంలో ఇంతవరకున్నూ అమలులోనున్న సైనిక శాసనం నేడు రద్దు చేయబడింది. నగర వీధులలోను, సందులలోను ఉన్నటువంటి పహరా సైనికులందరూ నేటిరాత్రి నిష్క్రమించారు.

పర్షియాలోని కిరసనాయిలు గనులలోని కిరసనాయిలను ఇటలీలో కొన్ని పెద్ద కంపెనీలు కొనుక్కొంటున్నాయి. కిరసనాయిలు రవాణా నావలు పర్షియా సముద్రతీర రేవులకు చేరుతున్నవి. ఈ నావలన్నియు 1,80,000 టన్నుల సరకును రవాణా చేయగలనై యున్నవి. ఇటలీలోని ఒక పెద్ద కిరసనాయిలు వ్యాపారపు కంపెనీ తాలూకు డైరెక్టరైన కవుంటు డెల్లామోంకొగారు టెహరాను సందర్శించియున్నారు. మొట్టమొదటి దఫాగా కొంత కిరసనాయిలును రెండు నెలల కిందట ఆ కంపెనీవారు రవాణాచేసికొనియున్నారు.

పర్షియా ప్రధాని మోసాదిక్తో కవుంటు డెల్లామోంకొ సంప్రతింపులు సమాలోచనలు చేస్తున్నారు. పర్షియాలోని నూనె గనులను బ్రిటిష్ కంపెనీవారు యిదివరకు నిర్వహిస్తూ ఉన్నారు. పర్షియా ప్రభుత్వమే యీ నూనె గనులను నిర్వహించుటకు పూనుకొని తన కిష్టమైనవారికి తన నూనెను సప్లయి చేస్తోంది. పర్షియా నూనెను కొనుక్కొనే నిమిత్తము ఫ్రాన్సులోని కిరసనాయిలు కంపెనీలు ప్రతినిధులు కూడా కొందరు టెహరాను నగరానికి వచ్చారు. వారిపేర్లు మాత్రం తెలియలేదు.

పర్షియాలోని కిరసనాయిలు గనులను కొనుక్కొని పోవుటకై పర్షియాకు వచ్చిన యిటాలియను వ్యాపారస్థులలో డా॥ బ్రాకీగారొకరు. ఆంగ్లో ఇరానియను కంపెనీవారు పర్షియా నూనెను యీ యిటాలియను కంపెనీ కొనుక్కొనిపోవుటకు అధికారం లేదనియు, పదరు యిటాలియను కంపెనీమీద వ్యవహార చర్యలు జరుపబడునవనియు చెదిరిస్తూ, డా॥ బ్రాకీగారికి ఒక ఉత్తరము ఆంగ్లో యిరానియనుకంపెనీ తాలూకు ఇటాలియను న్యాయవాది ద్వారా ఒకనోటీసు జారీచేయబడింది.

యూరోపు ఖండానికిగాని యితర ప్రాంతాలకుగాని సప్లయి చేయడానికి ఈ నూనెను తీసికొని పోవుటకు వీలు లేదని చెదరిస్తూ ఆనోటీసులో వ్రాయబడింది. ఇటువంటి పట్టి చెదరింపులాయరు నోటీసును తన లక్ష్యం చేయజాలమని ఆంగ్లో యిరానియను కంపెనీకి డా॥ బ్రాకీగారు జవాబు ఇచ్చారు.

పరిషియాలో ప్రభుత్వ పరము చేయబడిన యీ నూనె పరిశ్రమకు ఇదివరలో కమీషనరుగా నుండినట్టి హుస్సేను మక్కీగారు పత్రికా ప్రతినిధులతో నిన్న యీలా అన్నారు. పరిషియాతో వర్తక వ్యాపార సరతులను నిర్ణయాలను కాని ఏ దేశమువారైనప్పటికీ పరిషియా నూనెను కొనుక్కొనవచ్చును. ఏ దేశమువారికైనను కిరసనాయిలును అమ్ముటకు పరిషియా సిద్ధంగా ఉంది. పరిషియాలో నూనె గనులను నిర్వహించడానికి ప్రవీణులు యితర

(2 వ పేజీ చూడుడు)

మూడు నెలలపాటు దీర్ఘచర్చల అనంతరం నిరవధికంగా విరమణ

శాసననిర్మాణ కృషి సమీక్ష

న్యూఢిల్లీ, ఆగస్టు 12. ఇప్పటికి మూడు నెలలనుంచీ జరుగుతున్న పార్లమెంటు ప్రజా ప్రతినిధిసభ దీర్ఘ సమావేశాలు నేటితో సమాప్తమైనవి. సభ నిరవధికంగా వాయిదా పడింది.

ఈ మూడుమాసాల ఏకధాటీ సమావేశం ముఖ్యంగా రైల్వేబడ్జెటును, సాధారణ బడ్జెటును ఆమోదించుటకై ఉద్దేశింపబడింది. కాని, యీ సమావేశంలో ప్రభుత్వపక్షమునుచే ప్రతిపాదింపబడిన 27 చట్టములు ఆమోదింపబడినవి. వీటిలో చాలాభాగం సవరణ చట్టాలు. వీటిలో 25 చట్టములు ప్రజాప్రతినిధి సభ లోనే ప్రప్రథమంగా ప్రతిపాదింపబడెను. రెండు బిల్లులు మాత్రము ఎగువ సభయైన కమ్యూనిస్టులు ఆఫ్ స్టేట్సులో ఉపక్రమింపబడెను.

ఈ చట్టములలో ప్రివెంటివు డిటెన్షను బిల్లు చాలా ముఖ్యమైనది. ఈ బిల్లువిషయములో చాలా దీర్ఘచర్చ జరిగింది. జీవిత ముఖ్యావసర వస్తువులపై విక్రయపు పన్నుల విధించేయెడల ఇండియా ప్రెసిడెంటు అనుమతిని పొందకుండా విధించుటకు వీలులేదు. లంచమును యిచ్చేవానిని నేరస్థునిగా ఎంచి ప్రాసిక్యూషను చేయుటకొరకై ఒక చట్టము చేయబడింది. ఎగుమతి సుంకములను హెచ్చించడానికి గాని, కొత్త ఎగుమతి సుంకములను విధించడానికిగాని, ప్రభుత్వానికి ఉన్నటువంటి అనంతకావసర అధికారమును స్థిరపరాయిగా ఉండడానికొక చట్టము ఆమోదింపబడినది. పైమూడుచట్టములలో కొన్ని విధములైన యోగ్యతా సౌకర్యములు కలవారిని నిర్బంధ విధిగా దేశరక్షణావసరం కోసం చేర్పించుటకొరకై ఒకచట్టం చేయబడింది.

కేంద్ర ప్రభుత్వ మంత్రుల జీతాలను రూ 8,000 నుంచి రూ 2,250 లకు తగ్గించుటకున్నూ సహాయ మంత్రుల జీతములను రూ 2,000 నుంచి రూ 1,500 లకు తగ్గించుటకొక చట్టము ఆమోదింపబడింది. ఇండియా పార్లమెంటు సభ్యులకు రోజు 15 యివ్వబడే అలవెన్సును రూ 40 ల నుంచి రూ 35 లకు తగ్గించవలెనని ఉభయ శాసనసభల ప్రతినిధులతో కూడిన జాయింటు కమిటీ సిఫార్సు చేసింది. ఈమార్పు వచ్చే పార్లమెంటు సమావేశము నుంచిన్నీ వర్తిస్తుంది.

ప్రాజెక్టులు: దుబారా ఖర్చులు

ఆయా ప్రాజెక్టుల కొరకై చేయబడే ఖర్చులలో విపరీతమైన దుబారాఖర్చు జరుగుతున్నదని చాలామంది సభ్యులు గర్జిస్తూ వ్యాఖ్యానాలు చేశారు. ఈ వ్యాఖ్యానాలకు సమాధానమిస్తూ ఆ వ్యవహార శాఖామంత్రియైన గుల్జారీలాలు నందాగారు ఒక గంట 40 నిమిషములసేపు ఉపన్యసించారు. ఈపారి పార్లమెంటు సమావేశంలో ఇంతదీర్ఘోపన్యాసం యింకెవ్వరూ చేయలేదు.

వారసత్వ సుంకముల చట్టమును యీ పార్లమెంటు సమావేశపు చివరి ఘట్టంలో ప్రతిపాదించడమైనది.

భాషా రాష్ట్రాల సమస్య

భాషా రాష్ట్రముల విషయం యీ సమావేశంలో చర్చకు వచ్చింది. దేశమంతటినీ భాషా రాష్ట్రములుగా విభజించడానికి ప్రభుత్వము పూనుకొనజాలదనియు, ఏకీభావ నిర్మాణ రాష్ట్రీయ విషయము లోనైనను దానికి సంబంధించిన వివిధ పక్షములవారందరూ పరస్పరాంగీకారమునకు వచ్చేయెడల, చిల్లర వివాదాంశములను కేంద్రప్రభుత్వం పరిష్కరించి కొత్త రాష్ట్ర నిర్మాణమునకు పూనుకోగలదని ప్రభుత్వవర్గము తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. కొన్ని చట్టములను పరిశీలింపడానికి ఉభయ శాసనసభ ప్రతినిధులుగల ఉమ్మడి కమిటీలను అనేక సందర్భములలో నియమించడమైనది.

శాసనసభా కార్యనిర్వహణ సలహా సంఘ మొకటి నియమింపబడింది.

హిందూకోడ్ చట్టము బాయిదాలలో మూలపడిపోతుందనే భయంపోయింది. హిందూకోడ్ చట్టము ఒక నిశ్చయమైన రూపంలోకి రాబోతున్నదనే ధైర్యం కలిగింది. ప్రివెంటివు డిటెన్షను అట్టు ప్రకారము పార్లమెంటు సభ్యుడొకడు అరెస్టు చేయబడ్డారు. అందువల్ల పార్లమెంటుసభ్యుల హక్కు మర్యాదలవిషయమైన చర్చ యీ సమావేశములో మళ్ళీ మూర్లు వచ్చింది.

ఈ సమావేశానికి ప్రేక్షకులుగా వచ్చిన వారు రోజుకు 700 మంది పైగా ఉన్నారు. కాశ్మీరు వ్యవహార చర్చ వచ్చిన రోజున 2,000 మంది ప్రేక్షకులకు పైగా వచ్చారు.

ఈసమావేశంలో 5,440 ప్రశ్నలు వేయబడెను. వాటిలో 2,400 ప్రశ్నలకు అప్పటికప్పుడు సమాధానాలు చెప్పబడెను. మిగిలినవాటికి లిఖితంగా జవాబులివ్వబడెను.

ప్రజాప్రతినిధి సభలో కాంగ్రెసు సభ్యులు 368 మంది ఉన్నారు. మొత్తము సభ్యుల సంఖ్య 449.

చేలాయుధంగారు కమ్యూనిస్టు వర్గంలోనుంచి రాజీనామా యిచ్చి స్వతంత్ర సభ్యవర్గంలో చేరారు.

రామనారాయణసింగుగారు సోషలిస్టు ప్రజాపార్టీలోనుంచి విడిపోయి స్వతంత్రసభ్యవర్గంతో చేరారు. అధమపక్షం ఏపార్టీలోనైనా 50 మందికి తక్కువలేకుండా సభ్యులు ఉంటేనే తప్ప దానికొక ప్రత్యేకపార్టీగా పరిగణించడానికి వీలులేదని సభాధ్యక్షుడు ప్రకటించాడు.

ప్రభుత్వ ప్రతిపక్షములోని వారందరూ కొత్తపద్ధతిగా పమ్మేళనమగుట వల్ల కొత్తవర్గములు యీసమావేశకాలములో ఏర్పడినవని అని సభాధ్యక్షుడైన మవ్ లంకరుగారు అన్నారు.

జోర్డాన్ క్రొత్త రాజు ఉన్నతాశయాలు

లాసెన్, ఆగస్టు 18: 'జోర్డాన్లో పరిపాలనా విధానము నంతటినీమార్చివేయడంలో నేను సహాయపడగోరుతున్నాను. రాజుకు ప్రజలకు మధ్యవున్న అంతరాన్ని తగ్గించగోరుతున్నాను' అని జోర్డాన్ క్రొత్తరాజు హుస్సేన్ నేడు యిక్కడ అన్నారు వచ్చేవారంలో అమ్మాన్ వెళ్ళి రీజన్సీ కౌన్సిలు వ్యవహారాలు తులాసాగిస్తున్నదోచూచి హుస్సేన్ అనుభవం సంపాదించగోరుతున్నాడు హాలోపబ్లిక్ స్కూలులో ఈయన ఒక సంవత్సరం చదివాడు. అమ్మాన్నుండి వీలుపురాకపోవడంవల్ల ఈయన చదువు ఆగిపోతున్నది. 'నాకు రొట్టె పథకాలూ లేవు. భావాలుమాత్రం వున్నాయి. జోర్డాన్ ప్రజల విద్యకు యిదివరలో యెక్కువ సౌకర్యాలు లేవు. వాటిని నేను వృద్ధిచేయగోరుతున్నాను. జోర్డాన్ ప్రజలు తమ తెలివితేటలను, దైవంప్రసాదించిన చక్కదనాలను చక్కగా ఉపయోగించుకొని వృద్ధికి రావడానికి నేను కృషిచేస్తాను' అని హుస్సేన్ అన్నాడు.

మతి స్థిరంలేని జోర్డాన్ రాజును పదభ్రష్టునిచేసి అతని కనూరుగారి రాజ్యమివ్వ అమ్మాన్ పార్లమెంటు గత సోమవారంనాడు నిశ్చయించినదని పాఠకులకు తెలిసే వున్నది.

సారవాక్లో కమ్యూనిస్టుల దాడులు

విచారణలో తోడ్పడానికి పోలీసు ఉన్నతోద్యోగులు

సింగపూర్, ఆగస్టు 12: ఇటీవల కమ్యూనిస్టు దౌర్జన్యవాదులు చేసిన దాడులవిషయమై జరిగే విచారణలో తోడ్పడడానికి ఉన్నతస్థాయి పోలీసు అధికారులు ఈ వారాంతమున సార్వాక్ వెళ్ళుతున్నారు. ఇటీవల కొత్తవాడులు జరిగినట్లు వార్తలు వచ్చాయి సార్వాక్ ప్రభుత్వ ఛీఫ్ సెక్రటరీ శ్రీటి పాయంకొలను ఆగ్నేయ ఆసియాలోని బ్రిటిష్ కమిషనర్ జనరల్ మాల్కొల్మాన్గారు పాలుని బ్రిటిష్ వలసఅయిన సార్వాక్లోని పరిస్థితిని సమీక్షించారు. సార్వాక్లో నేడు 25 మందిదౌర్జన్య విప్లవవాదులు అరెస్టయినారు. పరిసర బ్రిటిష్ ప్రాంతాలు ఆయుధాలు సార్వాక్కు వెళ్ళాయి. ఈ వారాంతమున కొంతమంది పోలీసులుగూడా వెళ్లుతారని తెలుస్తున్నది.

దేశముఖ్

బొంబాయి ఆగస్టు 18: భారత ఆర్థిక మంత్రి దేశముఖ్ గారు: నేడు ఇక్కడికి వచ్చారు. 8 రోజుల పాటు వుంటారు. 17 వ మద్రాసు వెళ్ళుతారు.

బందరు రేవు అభివృద్ధి: అధికారులతో మంత్రి చర్చ

చేయగలిగినంత చేసెదమని హామీ

(స్వకీయ విలేఖరి)

బందరు, ఆగస్టు 12: మద్రాసు మంత్రి పరిశీలన, మద్రాసు ప్రభుత్వ పబ్లిక్ వర్క్స్-మైనరుపోర్టు శాఖల మంత్రి శ్రీ ఎన్. రంగారెడ్డిగారు విజయవాడనుండి ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ, హైవేస్, సూపరింటెండెంటు యింజనీర్లు, పోలీసు డెప్యూటీ సూపరింటెండెంటు శ్రీ యం. కె. రెడ్డిగారు వెంటరా నిన్న ఉదయము బందరు వచ్చారు.

మున్సిపలు ఆఫీసులో వారికి జిల్లా కలక్టరు శ్రీ కె. శ్రీనివాసన్, మున్సిపలు చైర్మన్ శ్రీ (డా॥) పోతరాజు కోటినాల చలపతి రావుగార్లు వారికి స్వాగత మిచ్చారు. పురపాలక సంఘ పక్షాన చైర్మన్గారు మంత్రిగార్కి స్వాగత పత్రము సమర్పిస్తూ అందు క్షీణదశలోనున్న గృహపరిశ్రమలను అభివృద్ధి చేయాలని, ముడుగుపోవు వసతి, కల్పించాలని రేవు అభివృద్ధి విషయమై ప్రభుత్వము వెంటనే శ్రద్ధ తీసుకోవాలని మంత్రిగారిని కోరారు.

మంత్రిగారు 1912-14 లలో తాము బందరులో విద్యార్థిగానున్నప్పటి విషయాలు జ్ఞప్తి చేస్తూ తమపై ఆదరాభిమానములు చూపిన బందరు పౌరులకు ధన్యవాదము లర్పించారు. కోరిన సమస్యల విషయమై తోడి మంత్రులను హెచ్చరించెదనని హామీ యిచ్చారు. రాజాజీ నాయకత్వము మనఅదృష్టము వల్ల చెడిపోరని తెల్పుతూ, ప్రభుత్వము చేసిన ఘన కార్యములను పేర్కొని ప్రజలు యితోధికముగా యీ ప్రభుత్వమునకు భాసటగా నిలువవలెనని ప్రత్యర్థుల కృత్రిమ ప్రచారములకు చెవియొగ్గ రాదనియు కోరారు.

అనంతరము మంత్రిగారు పార్టీలో బందరు రేవునకు వెళ్ళిరి. అక్కడ స్టేటుపోర్టు ఆఫీసరు మిస్టర్ ఎ. ముజీ, యీస్టుకోస్టు ట్రాన్సుపోర్టు అండ్ షిప్పింగు కంపెనీ డైరెక్టర్లు శ్రీ మద్దిసుందరావు, శ్రీ పెదశింగు పోతేశ్వరరావుగార్లు మంత్రిగారిని ఆహ్వానించారు. రంగారెడ్డిగారు స్టీమరులాంచిపై సముద్రములో స్టీమరులాగు ప్రాంతము వరకు వెళ్లి బందరురేవు అభివృద్ధికి చేయవలసిన పనులనుగూర్చి లాంచీలో గల పోర్టు ఆఫీసరు ముస్లీంగారితో చర్చించారు. వారికి పైన ఉదహరించిన కంపెనీవారు నూ, బందరు జర్నలిస్టు సంఘమునూ, పోర్టు అభివృద్ధి విషయమై తమ సలహాలనిస్తూ మెమొరాండెములు సమర్పించారు. వాటిపై కూడ చర్చ జరిగినది. రెడ్డిగారు యీ విషయములో తాము చేయగలిగిన దంతయూ చేయ కుతూహలులై యున్నట్లు తెలిసినది.

మధ్యాహ్నము మంత్రిగారు పోర్టుకోస్టు కంపెనీవారి ఆతిథ్యమును స్వీకరించారు. 8 గంటలకు కాంగ్రెసు వర్కర్ల సమావేశము జరిగి అందు శ్రీ రంగారెడ్డిగారు పాల్గొన్నారు. ఆంధ్రా యిన్సులేషను కంపెనీవారి దర్శించిరి. అనంతరము స్థానిక కోటిక్లబ్లో ఇదరాసు ప్రభుత్వము తలపెట్టిన యిత్రిగేషన్, ఎలక్ట్రిక్ ప్రణాళికలను గూర్చి సవివరముగా ఉపన్యసించారు.

ప్రకటన
ఆంధ్రా సిమెంటు కంపెనీ లిమిటెడ్,
విజయవాడ.

నిజమైన వాడుకదారులకు ఒక్కొక్కరికి గరిష్టప్రమాణము 25 టన్నులవరకు పర్మిట్లు లేకుండ సిమెంటును విక్రయించుటకు మద్రాసు ప్రభుత్వమువారు మాకు అనుమతి కొసగియున్నారని ప్రకటింప సంతసించుచున్నాము.

ఈ అనుమతి 1952 సెప్టెంబరు 30 వ తేదీవరకు మాత్రమే చెల్లును. గనుక కొనదలచినవారు తమ అవసరములకై వెంటనే దరఖాస్తు చేయగోరెదము. వారు తమ పనిరీత్యా పూర్తివివరములను, అందుకు సంబంధించిన సవివరమైన ఎస్టిమేటును, ప్లాన్లను పరిధైన అధికారికి పిఫారసు చేయించుకొని దరఖాస్తుతో తంపవలెను.

మా స్టాండర్డురేటు ఫాక్టరీవద్దగాని, మా స్టోర్సు వాగన్లోడ్లలో, టన్ను 1 కి రు. 15-8-0 లకు మించని ప్రయోజనకు లోబడి, గమ్యస్థానమువద్ద గాని, టన్ను 1 కి రు. 92-8-0 లు.

మా సాధారణ షరతులకు అమ్మకపు నిబంధనలకు లోబడి ఆర్డర్లు బుక్ చేయబడును. కొనదలచినవారు సీల్సు మా సేలసుకు వ్రాయగోరెదము.

విజయవాడ.
5 ఆగస్టు, 1952.

మునిసిపాల్టీల అధ్వర్యాన బస్సు సర్వీసుల నిర్వహణ

రాష్ట్రరవాణా సంఘంవారి పరిశీలన

మదరాసు, ఆగస్టు 18: రాష్ట్రరవాణా సలహాసంఘం నిన్నరవాణా మంత్రి డా॥ యు. కృష్ణారావుగారి అధ్యక్షతన క్రింద సమావేశమై, మున్సయి వెలకు మించి జనాభా గల పట్టణములలో మునిసిపాలిటీలు బస్సుసర్వీసును నడుపుట గురించి చర్చించారు.

ప్రమాదములు సంభవించినప్పుడు ధర్డుపార్టీకి పరిహారం చెల్లించుట, 1948 సంవత్సరపు మోటారు వాహనములను బస్సులుగ వాడకుండా చేయుటగురించి కూడ సలహాసంఘం పరిశీలించింది.

బస్సురూట్లకు పర్మిట్లు ఇచ్చేసందర్భమున ప్రభుత్వ విధానము, అక్రమమైన పన్నులను రద్దు చేయుట, ప్రయాణీకులకు బస్సు స్టాండులవద్ద ఎక్కువ సౌకర్యాలు కలుగచేయుట, తనిఖీ సిబ్బంది పెంపకం, చిల్లర మరమ్ము పరిష్కారము మొదలుకు విషయములనుగురించి కూడ చర్చించారు.

పైతెల్పిన కొన్నింటి విషయంలో నిర్ణయాలు చేశారు. మరికొన్నింటని నిర్ణయానికి వచ్చేముందు సూక్ష్మంగ పరిశీలించుట అవసరమని నిర్ణయించారు.

ఈ సూచనలలో ముఖ్యమైన వాని గురించి డిల్లీలో అక్టోబరు 25, 26, తేదీలలో జరుగనున్న కేంద్రరవాణా సలహా సంఘంలో చర్చించబడుతుందని సలహాసంఘానికి తెలియజేయబడింది.

సమావేశమునకు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీరంగారెడ్డి కూడ హాజరయ్యారు.

గంటల పంచాంగం

పండన సంవత్సర శ్రావణ బ॥ నవమి - 1952 సం॥ ఆగస్టు 14 గురువారం
కు॥ నవమి ఉ 7-44 రోహి శా 9-51 వర్జ్యం వ 1-17 ల 3-0 తు. రాత్రి 8-58 నుండి 5-48 లకు.
బ॥ దశమి ఆగస్టు 15 శుక్రవారం
శు॥ దశమి వ 9-4 మృ రా 12-5 వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

ఒకశతాబ్దమ్ము క్రిందటనిలిచి పరిపక్వ యశ్రియమున తన మనుమంబున కగు శా
పొడుంతు పరిపేయుటనికి పరాయణము
పరమధర్మపరమము కెల్లన్. (మహాభారతము)

పండన సం॥ శ్రావణ బ॥ నవమి
గురువారం

డిటెన్షన్ చట్టం

అధ్యక్షుని ఆమోదం పొందడంతో డిటెన్షన్ చట్టద్వితీయ సవరణ-బిల్లు శాసనమౌతుంది పార్లమెంటు రెండు సభల లోనూ ప్రతిపక్షములు ఈ బిల్లును తీవ్రంగా ప్రతిఘటించినవి. నేషనల్ డెమోక్రాటిక్ పార్టీనాయకుడు డాక్టరు శ్యామప్రసాద్ ముఖర్జీగారు ప్రజాసభలో నోం శాఖా మంత్రి డాక్టరు కట్జూగారు బిల్లును ప్రతిపాదించడానికి అనుమతి కోరినప్పుడే శ్యామ బిల్లును శాయశక్తులా, అధిగడుగునా ప్రతిఘటించగలమని ప్రకటించారు. ప్రతిపక్షములకు చెందిన సభ్యులు అన్నమాటను నిలుపుకున్నారు. బిల్లును ప్రజాసభలో ప్రతిపాదించడానికి అనుమతివ్వరాదని శ్యామప్రసాద ముఖర్జీ ప్రభృతులు సభ్యులకు విజ్ఞప్తి చేసిరి. ప్రయోజనము లేకపోయెను.

బిల్లు సూత్రమును తాము అంగీకరించలేదంటూనే ప్రతిపక్ష నాయకులు బిల్లు పరిశీలనకు ఏర్పడిన సెలెక్టుకమిటీలో బిల్లును సవరించడానికి, సంస్కరించడానికి, ప్రతిఘటించడానికి, చేరి ప్రయత్నించిరి. బిల్లులో అన్నికీ ముఖ్యమైన మార్పులు జరిగినవని, అసలుపట్టుముకంటే ఈ సవరణలను పొందిన కొత్త శాసనం ఎంతో మెరుగని ప్రతిపక్షంవారైనా అంగీకరించక తప్పదు.

ఇంత కఠినమైన శాసనం అవసరం ప్రస్తుతం ఏమున్నది అన్న ప్రశ్నకు కమ్యూనిస్టు నాయకుల ప్రవర్తనంగాలి సమాధానం మిచ్చినవి. ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూ ప్రజాసభలో బిల్లును సమర్థిస్తూ చేసిన తీర్పు ప్రవర్తనంకూడా ఈ శాసనావసరాన్ని స్పష్టంగా నిరూపించింది. కొందరు సభ్యులు సూచించినట్లు దేశ ఆర్థికస్థితి బాగుపడి ప్రజల అవసరాలు తీరిం ఇలాంటి శాసనాల అవసరమే వుండదు. కాని ప్రజా అవసరాలను తీర్చడానికి జరిగే ప్రయత్నాలను భగ్నం చేయడానికికూడా ప్రయత్నాలు జరుగుతున్నవని గ్రహించిన ఈ విధమైన శాసనం అత్యంతావశ్యకమని అంగీకరింపవలసి వస్తుంది.

ఈ బిల్లు శాసనం కాకుండా చేయడానికి ప్రయత్నించి, విఫలులైన ప్రతిపక్షంవారు శాసనాన్ని అమలు చేయడంలో నైనా అధికారులు న్యాయంగా, ధర్మంగా ప్రవర్తించేటట్లు కూడాలని హోం మంత్రి సలహా ఇచ్చారు. ఇట్టి సలహాలతో నిమిత్తం లేకుండానే డాక్టర్ కట్జూగారు ఈ శాసనం సందర్భంలో సంశయాత్ములకు ఎన్నివాగ్దానాలు చేయాలో అన్నీ చేశారు. ఎన్ని హామీలు ఇవ్వాలో అన్ని హామీలూ ఇచ్చారు. ఈ శాసనం తిరిగి ఒక సంవత్సరంలో పార్లమెంట్ విచారణకు వస్తుంది. అంటే డిటెన్షన్ చట్ట జీవితకాలం మరొక ఏడాది వరకే పరిమితమైంది ఇక ఈ శాసనాన్ని అనుసరించి ఒక సారి నిర్బంధించబడిన వ్యక్తిని, తిరిగి కొత్త కారణాలేమైనా వుంటే తప్ప సంవత్సరం పూర్తి కాగానే తప్పనిసరిగా విడుదల చేయవలసి వుంటుంది. అసలు ఈ శాసనాన్ని మరొక రెండు సంవత్సరాలు మాత్రం అమలులో వుంచాలని ప్రభుత్వ సంకల్పం. శాసనం అమలులో వున్నా, ఆ శాసనాన్ని అమలు చేయవలసిన అవసరం ఏర్పడదని ప్రభుత్వం ఆశిస్తున్నది.

ఈ శాసనాన్ని పార్లమెంటులో తీవ్రంగా ప్రతిఘటించినవారే తిరిగి ప్రభుత్వం ఈ శాసనాన్ని అమలు జరుపవలసిన అవసరాన్ని కల్పించగలరు అలాగాక ప్రజల ఇబ్బందులను తొలగించి జాతీయసంపదను వృద్ధిచేయడానికి ప్రభుత్వం ప్రారంభించిన కార్యక్రమాలు ఫలప్రదం కావడానికి వీరు తోడ్పడితే ఈ శాసనం శాసనంగా మాత్రమే వుండి, అమలుజరుపవలసిన అవసరమే ఏర్పడదు. పార్లమెంటులోని ప్రధాన ప్రతిపక్షం వైఖరి, విధానం, కార్యక్రమం ఎంత వరకు మార్పు చెందిందో ఈ శాసనం అమలునుబట్టే నిర్ధారించవలసి వుంటుంది.

కాన్పూరులో ముస్లింల ప్రదర్శనాలు

150 మంది అరెస్టు: లాఠీచార్జి

కాన్పూరు, ఆగస్టు 12: నగరమ సందలి వివిధ భాగాలలో ప్రభుత్వానికి ప్రతికూలమైన నినాదాలు చేస్తూ ముస్లిములు పేడుప్రదర్శనాలు చేశారు. 144 సెక్షన్ను ఉల్లంఘించి సభలు చేశారు. ఈ సందర్భమున 150 మంది అరెస్టయినారు. ఆలహాబాదు హిందీ పత్రికలో ముస్లిములకు కోపకారణమైన ఒక వ్యాసాన్ని ప్రచురించినందుకు అనుమతి ధిక్కరించడానికిగాను ఈ ప్రదర్శనాలు, సభలు జరిగాయని అంటున్నారు. అరెస్టయిన వారిలో ఒక ఉర్దూపత్రిక సంపాదకుడు, విలేఖరి వున్నారు. ఉదయం ముస్లిములు ముఖ్యవీధులలో ఊరేగింపు చేశారు. 144 సెక్షను ధిక్కరించి జరిపిన ఈ ఊరేగింపును పోలీసులు చెదరగొట్టి ముగ్గురు నాయకులను అరెస్టుచేశారు. అటుతరువాత నగరమునందలి వివిధ భాగాలలో ఊరేగింపులు, సభలు జరిగాయి. సాయంత్రమయినదనగా పోలీసు స్టేషనుయెదుట గుమిగూడిన 200 మంది ముస్లిములపై పోలీసులు లాఠీఛార్జి చేశారు. ఎవ్వరికీ గాయాలు తగలలేదు. ముస్లిములు తమదుకాణాలు మూసి హర్తాళ్ చేశారు. పరిస్థితి బాగా అదుపులో వున్నదని జిల్లామేజిస్ట్రేటు అన్నాడు. శాంతికి భంగంకలిగించే పనులేమీ చేయకత్థని అయన ప్రజలకు విజ్ఞప్తిచేశాడు. అరెస్టయిన వారిలో 29 మందికి చెరి పెలరోజుల శిక్ష విధించబడింది. అలహాబాదు హిందీ పత్రిక ప్రచురించిన వ్యాసమే అయినదని, ఖండించదగినది అయినదని జిల్లామేజిస్ట్రేటు ఈ ప్రకటనలో చెప్పుతూ ఇట్టి వ్యాసమును ప్రచురించినందుకు పత్రికా సంపాదకుడు సంతాపం వెల్లడించాడని, క్షమాపణ కూడా చెప్పాడని అంటున్నాడు. ఆయన క్షమాపణ యిచ్చినప్పటికి ముస్లిమ్ నాయకులకు తెలియజేశారు. బహిరంగపు చేయడానికి ముహమ్మదాలి పార్కులో సమావేశమైన 1500 పై మృదువైన లాఠీఛార్జి జరిగింది. మూకలు పోలీసులపై రాళ్లురువ్వారని కూడా అంటున్నారు.

హరిదాస సన్మానం

మదరాసు, ఆగస్టు 12: శ్రీయుత బల్లి బదవలింగం భాగవతులుగారికి మదరాసువగరం చాకలిపేటలో పరిత్యాగరాయకాలేజీలో పండితి సమక్షమున సీతాకళ్యాణము తే 6-8-52 హరికథ కాలక్షేపము చెప్పబడిన సందర్భములో కాలేజీ తరపున శ్రీ రామప్పా మిశెట్టి (కార్పొరేషన్ ఇంజనీయరు) గారిచే సువర్ణపతకము బహూకరింపబడెను.

ఈజిప్టు వ్యవసాయ సంస్కరణలు

(1-వ పేజీ తరువాయి)

మెహర్కు ఈ క్రింది ప్రతిపాదనలు చేసినట్లుగా ప్రకటించబడింది:

ఒకటి ఏ వ్యక్తికి లేదా ఏకుటుంబానికి 200 ఎకరాలకు మించు ఆస్తి ఉండకూడదు. రెండు, 200 ఎకరాల ఆస్తిగల భూస్వామి ఎవ్వరూ అదనంగా భూమి కొనుక్కోరాదు.

మూడు, భూస్వాములవద్ద 200 ఎకరాలకు పైగా వున్న భూమి అంతా ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి స్వాధీనపరచుకుంటుంది. 1937. 1938, 1939 లలో ఆ భూమి ఎంతధర పలికిందో విచారించి, దాని ప్రకటు మొత్తం నష్టపరిహారం క్రింద చెలించాలి.

నాలుగు, నష్టపరిహారం 30 సాలు సరివాయిదాలలో నూటికి 3½ వడ్డీతో సహా చెల్లించి చేయబడుతుంది,

అయితు, ఈ విధంగా స్వాధీనపరుచుకోబడిన భూమిని ప్రభుత్వం రెండు ఎకరాలు మాత్రమేగాని అంతకంటె కూడా తీక్కువగాగాని ఆ స్తిగల పేద రైతులకు విక్రయిస్తుంది. ప్రభుత్వం ఈ భూమిని అసలు ధరలకు కాక రైతులకు లాయకు అయిన మరతులమీద తక్కువ ధరలకు అమ్ముతుంది. భూమిని పంపకం చేయుటంలో వీలైనంతవరకు వివాహితులకు ప్రాంతీయులకే దానిని కేటాయించటం అవుతుంది.

ఆరు, ప్రభుత్వం ఈ విధంగా విక్రయం చేసిన భూమిని 30 ఏళ్ళలోగా అమగా, ప్రభుత్వానికి చెల్లించవలసిన డబ్బు యావత్తు చెల్లించేసే వరకు, అన్యాక్రాంతం చేయకూడదు.

ఈ భూమి సంస్కరణలకు ఎవరైనా అడ్డు తగిలేట్లయితే, అట్టి వారికి రెండేళ్ళు కారాగారశిక్ష విధించ బడుతుంది. రైతు యోగక్షేమాల సంరక్షణ నిమిత్తం సమగ్రమైన శాసనాలు చెయ్యాలనికూడా జనరల్ నగీబ్ ప్రధాన మంత్రికి సూచించాడు.

ఈ జిల్లాలో సాగుక్రిందవున్న భూమి వైశాల్యం మొత్తం 60 లక్షల ఎకరాలు వుంటుంది. ఇందు అత్యధిక భాగం 500 మంది పెద్ద భూస్వాముల చేతిలో వుంది. పిరిక్రింద వున్నది పోగా, మిగిలిన 788, 604 ఎకరాలు 20 లక్షల మంది పేద రైతులమధ్య పంపిణీ అయివుంది. అంటే వీరికి తలసగటున 2/5 వంతుల ఎకరం వున్నదన్నమాట. ఈజిప్టులోవున్న 2 కోట్ల రైతాంగంలో అత్యధిక సంఖ్యాకులకు ఒక్క సెంటుకూడా భూమి లేదు.

మాజీరాజు ఫరూక్కు 200,000 ఎకరాల ఆస్తివుంది. ప్రభుత్వం ఈ ఆస్తిని ఏం చెయ్యాలో యింకా నిర్ణయించలేదు.

లంచగొండులపై చర్యలకు కమిటీలు

కైరో, ఆగస్టు 18: అవినీతిపరులు, లంచగొండులు అయిన ఉద్యోగులను వ్యాపారస్థులను విచారణకు పెట్టే నిమిత్తం ఈజిప్టు ప్రభుత్వం గతరాత్రి 7 కమిటీలను ఏర్పాటు చేసింది.

పబ్లిక్ ప్రాసిక్యూటర్తో సంప్రతించవలసిన అవసరం లేకుండానే, పోదాలు చేయించడానికి అరెస్టులు సాగించడానికి, నేరారోపణలు చేయడానికి ఈ కమిటీలకు అధికారం ఇవ్వబడింది. ఈ కమిటీలలో ఒకటి పత్తి వాయిదా వ్యాపారం, స్టాక్ ఎక్స్ఛేంజీ వ్యాపారాలలో జరుగుతున్న అక్రమాలను విచారిస్తుంది; నురోకట పాలస్తీనా యుద్ధానికి ఆయుధాలు కొన్ని సందర్భంలో జరిగిన అన్యాయాలను విచారిస్తుంది. జోకోకటి గవర్నమెంటు భూముల ఆమ్మకం సందర్భంలో చేసిన తప్పుడు పనులను దర్యాప్తు చేస్తుంది; ఇలాగ్గా ఒక్కొక్క కమిటీకి ఒక్కొక్కపని ప్రత్యేకంగా అప్పగించబడింది. ఈ కమిటీలకు సాధ్యమైనంత త్వరలో పని పూర్తి చేయవలసిందిగా ప్రభుత్వం ఆదేశించింది.

ఉమ్మాపార్టీ

ఉమ్మాపార్టీ ప్రతినిధి పర్ అబ్దల్ మెహరీ పాషా కైరో ప్రయాణం వాయిదా వేసుకున్నాడు. ఈజిప్టు ప్రధాని అలీ మెహర్ కూడా అందుకు అంగీకరించినట్లున్నా, ఈజిప్టులో పరిస్థితులు కుదుటబడ్డ తర్వాత ఉమ్మా పార్టీ సంప్రతింపులను పునఃప్రారంభించగలరని గతరాత్రి ఖార్తూమ్లో అధికారికంగా ప్రకటించబడింది.

దేశం విడిచిపోనని నహాస్పాషా ప్రకటన

అలెగ్జాండ్రియా, ఆగస్టు 12:— ఈజిప్టునుంచి కాస్త ఫ్రాన్సుకు ప్రయాణమై పోతున్నట్లుగా ఇటీవల పుట్టిన వదంతులు నిజాలు కావని వఫద్ పార్టీ నాయకుడు ముస్తాఫా నహాస్ ఈ వేళ ఇక్కడ స్పష్టం చేశాడు. ఈ క్లిష్టపరిస్థితిలో దేశాన్ని తాను పరిత్యజించ జాలనని, వఫద్ పార్టీ నాయకులంతా స్వదేశంలో వుండి స్థితిగతులను జాగరూకతతో కనిపడుతూ వుండాలనీ ఆయన పార్టీకి చేశారు.

జపాన్లో భూకంపం

టోక్యో, ఆగస్టు 11: జపాను ముఖ్యపట్టణమైన టోకియో నగరంలోను చుట్టుప్రక్కనున్న జిల్లాలోను నేటిరాత్రి తీవ్రమైన భూకంపం సంభవించి అర్థరాత్రివేళ 10 సెకండ్ల కాలము భూమి కంపించింది. జనసష్టమేమీ కలుగలేదని వార్తలు వచ్చినవి.

డిటెన్షన్ చట్టం: స్టేట్సు కౌన్సిల్ ఆమోదం

(1 వ పేజీ తరువాయి)

ది. ప్రస్తుత వ్యవస్థను బాగినం చేయడానికి ప్రజలు కాగిస్తున్న ఉద్యమాన్ని అణచివేయలేరు' అని అన్నారు.

శ్రీ పి. ఎస్. రాజగోపాలనాయుడు (కా. ఎల్. పి-తుడ్రాసు) మాట్లాడుతూ 1951 సం॥పు బిల్లు కంటె యిది కొంత మెరుగుగా వున్నది. ఐనప్పటికి అనేక షరతులు కఠినతరంగా వున్నాయి. కొంత సమయంలో యిట్టి శాసనం చేయడం యెందుకు అని అన్నారు.

శ్రీ హరిశ్చంద్ర మధుర (స్వతంత్ర-రాజస్థాన్) బిల్లును ప్రతిఘటిస్తూ కాంగ్రెస్వోటు చేయకుండా వుండడానికి రాజస్థానులో హత్యలు, బందిపోట్లు జరుగుతున్నవని అరోపణగా చేశారు. బిల్లునుసమర్థించడానికి చేసిన ఈ ప్రకటన నిరాధారము అని అన్నారు.

సయ్యదనసీరాలీ (కాంగ్రెస్-పశ్చిమబెంగాలు) మాట్లాడుతూ ఈ బిల్లు జీవితాన్ని శాంతి సమయంలో యింకా రెండేళ్ళ పరకు పొడిగించడానికి అయిష్టం వెలిబుచ్చారు. ఈ బిల్లును యింకా రెండేళ్లు అమలు చేయడం కాంగ్రెస్ పార్టీలో కూడా కొంతమందికి కష్టంగా వున్నదన్నారు. 'బిల్లును సమర్థించడానికి చెప్పిన కారణాలను అంగీకరించేటట్లయితే ఈ చట్టాన్ని శాశ్వతంగా శాసన గ్రంథంలో వుండ ముక్కలై మార్గము, శాశ్వతంగా ప్రివెంటేటివ్ డిటెన్షన్ బిల్లు ఉండనైనా వుండాలి లేకుండానైనా వుండాలి. లేకుండా వుండడమే నా స్వీయఅభిమతము' అని సేషీరాలీగారు అన్నారు.

శ్రీ సి. జి. కె. రెడ్డి (పోషలిస్టు ప్రజాపార్టీ-మైసూరు) బిల్లును ప్రతిఘటిస్తూ రాజ్యాంగ విధానాన్ని ధ్వంసం చేయడమూ, ప్రభుత్వాన్ని పడగొట్టడానికి దౌర్జన్య చేయడం మినహా ప్రభుత్వాన్ని ప్రతిఘటించే హక్కు, ఖండించే హక్కు ప్రజలకు వున్నది.

శ్రీ భూపేశ్ గుప్తా (కమ్యూ-ప. బెంగాలు) బిల్లును ప్రతిఘటిస్తూ కోట్ల రెక్కింపువల్ల పథలో తిను ప్రతిఘటన విఫలమైనా దేశంలో ఆశాకులు ఈపోరాటాన్ని సాగిస్తారు 'హైదరాబాదులో ఆయుధాలు వప్పగించే సూచనను పదుద్దేశ్యంతో నే చేశాము. ఆయుధాలను వప్పజెప్పాలని వాటిని కలిగివున్న వారిని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఈ సూచన చేశాము. ప్రభుత్వం వారికి పరతులు విధించే సూచనగాని, యుద్ధ విరమణ సూచనగాని దీనిలో యేమీలేదు. ప్రభుత్వం ప్రతిష్ఠకు పాకులాడగూడదు. పన్నులు ఎగగొట్టే వారితో ప్రభుత్వం రాయబారాలు చేసినప్పుడు ధీరులయిన తెలంగాణా రయితులతో యెందుకు రాయబారాలు ఇరపగూడదు' అని గుప్తాగారు అన్నారు.

శ్రీ టి. వి. కమలస్వామి (టి. ఎన్. టి. టి. మద్రాసు) బిల్లును ప్రతిఘటిస్తూ 'ప్రభుత్వం బలహీనంగాను, పంతయుగ్రస్థంగాను, వున్నది ఈచట్టం వల్ల ప్రయోజనమేమీ వుండదు. దౌర్జన్యంవల్ల ప్రభుత్వాన్ని పడగొట్టే వ్యక్తులను, పక్షాలను యేవైనవుంటే ఆ వ్యక్తులను, పక్షాలను నిషేధించాలి. దొంగమార్కెట్ వ్యాపారస్థులను పట్టి శిక్షించడానికి బిల్లులో వున్న పరతులను కొద్దిగా యెత్తుచ దొంగవ్యాపారం చేసే వారికి వర్తింప చేశారుగాని భారీయత్తు దొంగవ్యాపారం చేసేవారికి వర్తింపజేయలేదు' అని అన్నారు.

శ్రీ భంజ్ దేవ్ (గణతంత్రపరిషత్-ఒరిస్సా) సైతికబంధమైన కారణాలకు, ధర్మసంబంధమైన కారణాలకుగాను బిల్లును ప్రతిఘటించారు. కాంగ్రెస్ పక్షం చెప్పే కారణాలు పాత సామ్రాజ్య వాదులు అధికారాన్ని జప్తీకి తెస్తున్నదన్నారు.

శ్రీ వరకింగరావు దేశముఖ్ (హైదరాబాదు-కార్మిక కర్షకపక్షం) బిల్లును ప్రతిఘటిస్తూ రాజకీయ ప్రతిస్పర్థులను అణచివేయడానికి చట్టం ఉపయోగించ బడిందన్నారు.

శ్రీ సుందరయ్య (కమ్యూనిస్టు—మద్రాసు) మాట్లాడుతూ 'ప్రభుత్వం శాంతిని బాంధించే చట్టమైతే, భారతి పౌరులకు కావలసిన శిరసావహించాలని కోరేటట్లయితే కార్మికకర్షకుల శ్రేయానికి మంచి శాసనాలు చేయాలి. భూస్వాములకు, దొంగవ్యాపారస్థులకు లాభం కలిగించే శాసనాలు చేస్తే ప్రజలు ఊరుకోరు. ప్రజలకు భూమి కావాలి. భూమి యివ్వకపోతే. వారు దాన్ని బలవంతంగా తీసుకొంటారు. పోలీసుల వల్ల కలిగే కష్టాలకు వారు వెరువరు. ప్రభుత్వంవారు తీవ్రమైన సంస్కరణలు చేస్తారనే ఆశతో మేము యిక్కడికి రాలేదు. ఈ ప్రభుత్వం తీవ్రమైన సంస్కరణలు చేస్తుందని మేము ఆశించడం లేదు. ఐనప్పటికి అన్నం లేక గూడు తున్న ప్రజలపక్షమున మేము వాదించడంవల్ల వారికి కొంత ప్రయోజనమైన కలుగుతుందనే ఆశతో మేము యిక్కడ వున్నాము."

డా॥ కట్జూ చర్చకు సమాధానమిచ్చిన తరువాత సభవారు బిల్లును ఆమోదించారు.

తరువాత సభవారు వైమానికరిజర్వు బిల్లును చర్చలోనికి తీసుకున్నారు బిల్లులోని సరతులను శ్రీ గోపాలస్వామి అయ్యంగారు సభవారికి వివరించి చెప్పారు. శ్రీ జి. కె. రెడ్డి (పోషలిస్టు-మైసూరు) మాట్లాడుతూ విమానదళ రిజర్వులోనివారు సివిల్ అధికారులకు సహాయం చెయ్యాల్సివుంటే రిజర్వులో యెక్కువమంది చేరరని అన్నారు.

పర్షియాకు జర్మన్ ప్రవీణులు

(1-వ పేజీ తరువాయి)

దేశాలనుంచి రావాలి. ఈ ప్రవీణులను ఏదేశంనుంచి అయినా రప్పించవచ్చునుగాని ఇంగ్లీషువారికి సంబంధించిన ఆంగ్లో సాక్సనుజాతి దేశాలనుంచి రప్పించకూడదు.

జర్మను ప్రవీణులను పర్షియాలోని నూనెగనుల నిర్వహణకై నియమించుటకు పర్షియా ప్రభుత్వం త్వరలోనే ప్రయత్నములు చేయగలదు.

పర్షియాలో ప్రస్తుతము సేనలు ఫ్రంటుపార్టీ అధికార ప్రాబల్యం వహించి ఉంది. కాని, దేశంలో ఆర్థిక దైన్యం తొలగిపోని యెడల కమ్యూనిస్టు వ్యాప్తికి అది తోడ్పడుతుంది.

అమెరికావద్ద 5 కోట్ల అప్పు కావాలి

పర్షియా ప్రభుత్వ పక్షపత్రికయైన బక్తారు ఎక్రూ అనేపత్రిక యిలా వ్రాసింది.

పర్షియాకు 5 కోట్ల డాలరులు మొత్తమును అమెరికా ప్రభుత్వము అప్పుగా యిచ్చినట్లయితే, పర్షియను నూనెగనులు బాగా వ్యాపారం సాగించినతోడనే ఈ అప్పును పర్షియా తీర్చివేయగలదని పర్షియాలోని అమెరికను రాయబారితో పర్షియా ప్రధానియను మొసాదిక్ తెలియజేశాడని తెలుస్తోంది. పర్షియా దేశం సుభిక్షంగాఉండి కమ్యూనిస్టులు పరిపాలకులుగా ఉండేనిమిత్తం పర్షియాకు ఆర్థికసహాయం చేయవలసినదే సంకల్పము అమెరికాకు ఉన్నదనియు పర్షియాలోనిన అప్పుపిచయమే అమెరికా ప్రభుత్వానికి నివేదించెదననియు అమెరికను రాయబారియైన హెండర్సనుగారు బదులుచెప్పినట్లుగా తెలుస్తోంది.

నూనె సమస్యపై చర్చలకు పర్షియా లేఖ

బ్రిటిష్ మంత్రివర్గ సమాలోచన

లండన్, ఆగస్టు 11: ఆంగ్లో ఇరానియన్ ఆయిల్ కంపెనీతో రాయబారాలను పునఃప్రారంభించడానికి అంగీకారం సూచిస్తూ పర్షియా ప్రభుత్వం పంపిన లేఖను తాము ఏమి ప్రత్యుత్తరం వ్రాయాలా అని బ్రిటిష్ మంత్రివర్గం ఈ వేళ చర్చించింది. నష్టపరిహారం పుచ్చుకొని పర్షియానుంచి వచ్చెయ్యడానికి ఆంగ్లో - ఇరానియన్ ఆయిల్ కంపెనీగాని బ్రిటన్గాని, యింకా సిద్ధంగా లేదనీ, ఏకాభిప్రాయం పర్షియాలో పెట్రోలు పరిశ్రమ పునః ప్రారంభించాలన్నదే వారి ఆశయమనీ తెలుస్తున్నది. పర్షియా ప్రభుత్వానికి ప్రస్తుత దుస్థితినుంచి బైటపడేందుకు బలంగ అర్థికంగా ఏదైనా సహాయం చేస్తే బాగుండుదన్న ఆలోచనకూడా బ్రిటిష్ ప్రభుత్వానికి వున్నట్లూ, అయితే ఈ విషయమై ఇదిమిత్తం అని యింకా నిర్ణయం ఏమీ జరగలేదనీ తెలుస్తున్నది. పర్షియాకు తాము బ్రాయబోయే ప్రత్యుత్తరంగురించి బ్రిటిష్ ప్రభుత్వం అమెరికాతోగూడా సంప్రతింపులు జరుగుతున్నది. ఆస్ట్రేలియాయంత్రి హెరోల్డ్ హోల్ట్ ఈ వేళ ఇచ్చట ఆంగ్లో ఇరానియన్ కంపెనీ ప్రతినిధులను కలుసుకొని, పర్షియను ఆస్ట్రేలియాలో పెట్రోలు శుద్ధి యంత్రాగారాలను నెలకొల్పే విషయం చర్చించినట్లు తెలుస్తున్నది. పర్షియాలో బ్రిటన్ అవలంబిస్తున్న విధానం ఎంత విపరీతంగా వుందో, అమెరికా అవలంబిస్తున్న విధానం అంత అగమ్య గోచరంగా వుందని, మాస్కో అమెరికన్ రాయబారి గ్రాస్టీ ఈవేళ ఇల్ పత్రికలో వ్యాసం వ్రాశాడు. టెహరాన్లో సైనిక శాసనం నేటి నుంచి రద్దుచేయబడుతుందని ప్రధాన మంత్రి మొసాదిక్ పార్లమెంటుకు ఈ వేళ తెలియజేశాడు.

పర్షియానూనె ఇటలీకి రవాణా

పర్షియా ప్రభుత్వ కిరణజాయిలు నూనెగనుల వ్యవహారాలకు ఇదివరలో కమిషనరుగా పనిచేసిన మాక్ గారు అమెరికాకు పోతున్నారు. పర్షియాకు కావలసిన అమెరికను ఋణ సహాయమునుగూర్చి అక్కడఅమెరికా ప్రభుత్వంతో మాట్లాడుతారు. పర్షియామంత్రివర్గపు కార్యదర్శులలో నొకరైన డా॥ హార్పాగారుకూడా వీరి వెంట అమెరికాకు వచ్చుచున్నారు.

హిట్లరు హయాములో జర్మను బ్యాంకు ప్రెసిడెంటుగావుండిన డా॥ షాట్ గారు పర్షియాకు ఒకసారి రావలసినదిగా ఆహ్వానింపబడినందున వస్తున్నారు. కాని పర్షియా ప్రభుత్వం అధికారరీత్యా ఇంకా ఆహ్వానం పంపలేదు.

కొరియా

కొరియా, ఆగస్టు 12: నిన్నరాత్రి నుంచి హోరాహోరీగా పోరాటం సాగించి అమెరికన్ సైన్యాలు తూర్పుగా వున్న బ్యూకర్ పర్వతాన్ని ఆక్రమించుకున్నాయి. అయితే ఈ ఆక్రమించుకొన్న పెంటనే కమ్యూనిస్టు సైన్యాలు ఎదురుదాడులు సాగిస్తూ అమెరికను సైన్యాలను అక్కడ్నించి తోలివేయడానికి భగీరథప్రయత్నం ప్రారంభించాయి.

కమ్యూనిస్టుల ఈఎదురు దాడులను ప్రతిఘటించడానికి గాను అమెరికన్ సైనికులతోపాటు సైన్యంలో పనిచేసే వంటబాట్లు సుమస్తాలు డ్రైవర్లు సహితము పోరాటంలోపాల్గొంటున్నారు.

ఎన్నికల సందర్భంలో అరెస్టుచేయబడిన ప్రచారకులందర్నీ ఈ వారములో విడుదలచేయటం అవుతుందనీ హోంశాఖామంత్రి కిండైహాన్ ఈవేళ ప్రకటించారు.

ఉపాధ్యక్షుడు నిక్సన్ తో పోటీచేసి ఓడిపోయిన తీలింగ్ తరపు మనుష్యులు 18 గురు దాకా ప్రభుత్వం అరెస్టు చేసివున్నట్లు తెలుస్తున్నది.

మద్రాసు కార్పొరేషన్ ఎన్నికలు

పౌర ఐక్యపక్ష కార్యక్రమం

మదరాసు, ఆగస్టు 12. మదరాసు కార్పొరేషను ఎన్నికలకు పోటీచేసేందుకు ఏర్పరుపబడిన పౌరుల ఐక్యపక్షంవారు యీవేళ తిరిగి సమావేశమై దాదాపు 4 గంటలకుపైగా చర్చలు జరిపి కొన్ని నిర్ణయాలు చేశారు. ఎన్నికలకు ఏవిధమైన కనీస కార్యక్రమంతో పోటీచేయవలెనే విషయము చర్చించిచిత్తునులు మోదించారు. జిల్లాలలో మునిసిపల్ ఎన్నికల చందర్భములో యీ కార్యక్రమము కొంతి సవరణలుచేసి తరువాతి ప్రతికలలో ప్రచురింపగలమని శ్రీ ఆదిత్యన్ గారు తెలిపారు.

శాసనసభలో వ్యవహారాల కొనసాగింపుతున్న యు. డి. ఎఫ్. శాసనసభ్యుల వెలుపల జరిగేమునిసిపల్ ఎన్నికలు మున్నగు వ్యవహారాలతో సంబంధం కలుగజేసుకోకూడదని నిశ్చయించినదని అ వ్యవహారాలు కాంగ్రెసేతర పార్టీలన్నీ కలిసి ఐక్యపక్షం ఏర్పరుచుకోవచ్చని అభిప్రాయపడినందునే పౌరుల ఫ్రంటు యీ పని నిమిత్తం ఏర్పరచామని శ్రీ ఆదిత్యన్ గారు చెప్పారు.

పౌరుల ఐక్యఫ్రంటు యు. డి. ఎఫ్ తో సంబంధంలేకుండా స్వతంత్రంగా ఉండటానికే యీ "ఫ్రంట్" కార్యాలయమును సెం 9 బ్రాడ్వేలో ఉంచటానికి నిశ్చయింపబడింది.

ఈ ఫ్రంటులో పోషలిస్టులను పద్దవ లేదనియు వారితో యిప్పుడు జరిగే సంప్రదింపుల ఫలితంగా ఏకీభావం కుదిరితే కొన్నిడివిజనులు పోషలిస్టులకు వదలి వేయటానికి "ఫ్రంట్" కమిటి బహుశా ఒప్పుకోగలదని కూడా శ్రీ ఆదిత్యన్ గారు అన్నారు. ఈ ఫ్రంటు పక్షాన జరిగే ఎన్నికల ప్రచారసభలు మున్నగు వాటిలో యు డి ఎఫ్ లో చేరియున్నపక్షాలు కాంగ్రెసుకు వ్యతిరేకముగా బలమైన పక్షమును ఏర్పరచుకొని వ్యవహరించాలని కూడా సలహా యిచ్చారు. కాంగ్రెసేతరులెల్లరూ ఆ సలహాను ఆచరణలో పెట్టాలని కోరబడుతున్నారు.

తాంబరంలో అగ్నిప్రమాదం

కొన్ని దుకాణాలు దగం: ఒక బాలుని మృతి

మదరాసు, ఆగస్టు 12: ఈవారాత్ర మధ్యాహ్నం తాంబరం రైల్వేస్టేషన్ పడమరగా కొత్తబజారులో 80 వెదురు తట్టీల ధాన్యంకొట్లు, 3 సేనీటి అంగళ్లు రెండు యితర వస్తువుల అంగళ్లు అగ్నిప్రమాదంవల్ల పూర్తిగా కాలిపోయినవి. మంటలు మధ్యాహ్నం 1 గంట నుండి 8-30 వరకు చెలరేగినవి. ఈ సమయంలో గోడ కూలినందున 18 యేండ్ల కపాలి అనే వ్యక్తి చనిపోయాడు. మరొకనికి తీవ్రగాయాలు కలిగాయి.

మంటలు మొదట సేనీటి అంగడిలో ప్రారంభమై యితర అంగళ్లకు వ్యాపించాయి. అగ్నిమాపక దళము మధ్యాహ్నం 3 గంటలపుడు వచ్చి 8-30 గంటలకు మంటలను చల్లార్చారు. అప్పటికే అన్ని అంగళ్లు పూర్తిగా కాలిపోయినవి. సుమారు 60 బస్తాల బియ్యం అన్ని బస్తాలజొన్నలు మరికొన్ని బస్తాల యితర ధాన్యాలు నష్టమైనవి. మొత్తంమీద యా 35000 రూపాయల నష్టమైయుండునని ఎంచబడుతోంది.

రాజధానిలో స్వాతంత్ర్యోత్సవాలు

ఎర్రకోటవద్ద జరిగే కార్యక్రమం: రేడియో వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 13: సైనిక, పౌరక, వైమానిక, ఢిల్లీ సాయుధ పోలీసు బలగాల తిరపున యా వైయేని మందిగల నాలుగు దళాలు రేపు ఆగస్టు 15 వ తేదీనాటి స్వాతంత్ర్యోత్సవాల సందర్భంలో ఎఱ్ఱకోటఎదుట గౌరవాభివందన విన్యాసం ప్రదర్శింపబోతున్నాయి. ఆ ప్రదర్శనను ప్రధాని నెహ్రూగారు ఉదయం 7-50 గంటల ప్రాంతాల పర్యవేక్షిస్తారు.

అసలు ఉత్సవ కార్యక్రమం ఎఱ్ఱకోటలో రాజపుటాలా సైనికదళంవారి మంగళకరమైన బ్యాండు తూర్యారావాలతో ప్రారంభమవుతుంది. ఇవన్నీ పరిశీలించినపిమ్మట ప్రధాని నెహ్రూ కోట ప్రహరీలోనికి వెళ్లి, జాతీయగీత ధ్వనులమధ్య పతాకారోహణం చేస్తారు అదేవేళకు సరిగా విజయధ్వాన సూచకంగా 31 ఫిరంగులు పరుపవెంబడి మోగుతాయి. అటుతర్వాత అక్కడ సమావేశమైన సభలో ప్రధాని నెహ్రూగారు ఉపన్యసిస్తారు. ఢిల్లీ రేడియోవారు ఈ ఉత్సవ కార్యక్

చౌకడిపోల ద్వారా 12 ఔ॥ బియ్యం యిప్పించాలి

ఏలూరు పట్టణ కాంగ్రెసు విజ్ఞప్తి

ఏలూరు, ఆగస్టు 12. ఈ పట్టణకాంగ్రెసు కార్యవర్గ సమావేశం, మొన్న తేర్ల బ్రహ్మయ్యగారి అధ్యక్షతన జరిగినది.

ఆహారసమస్య విషయమై ప్రజల ఆందోళనను, ఈ సమస్యాపరిష్కారమునకు ప్రభుత్వోద్యోగులతో జరిపిన సంప్రదింపులను ప్రధాన కార్యదర్శి అనుబాల అప్పలస్వామిగారు వివరించినపిమ్మట చౌకడిపోల ద్వారా ప్రస్తుతం యిస్తున్న 8 ఔన్సుల బియ్యాను, ప్రజలకు, ముఖ్యంగా కార్మికులకు సరిపోవడం లేదు, బజారులో విపరీతమైనధరపెట్టి కొనుక్కోలేకుండా ఉన్నారు. గనుక చౌకడిపోల ద్వారా 12 ఔన్సుల బియ్యం యిప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

మదరాసుకు బియ్యం సప్లయిలు

ఆగస్టు మాసానికి 32000 టన్నుల కోటా

కుదరలేదు ఆగస్టు 11: ఇండియా ప్రభుత్వం విదేశాల నుండి దిగుమతి అయ్యే బియ్యంలో 32000 టన్నులు మదరాసు రాష్ట్రానికి ఆగస్టు కోటా క్రింద ప్రత్యేకించి యున్నది. ఈ రాష్ట్రానికి గాని మైసూరుకు గాని గోధుమలు మైలో ధాన్యాలను ఇండియా ప్రభుత్వం యీమాసం ప్రత్యేకించలేదు.

తిరువాంకూరుకు 10 వేల టన్నుల బియ్యము 5000 టన్నుల గోధుమలు ప్రత్యేకింపబడ్డవి.

మదరాసు పోర్టుకు 9200 టన్నుల చైనా బియ్యం తీసుకొని వచ్చిన పడవకును యీ దినం పూర్తిగా దింపివేసింది.

రేపల్లెలో బియ్యం బస్తా రు. 70/-

రేపల్లె, ఆగస్టు 11: ఈ పట్టణములో, కంట్రోల్సు తొలగించిన నాటి నుండి రోజు, రోజుకు బియ్యము, ధాన్యము ధరలు పెరిగి పోతున్నవి. కంట్రోలు ఉన్నప్పుడే బియ్యం రూపాయికి 18 గిద్దలు యిచ్చారు కొంతమంది ప్రజలకైన అందేది. ఇప్పుడు మార్కెటులో రూపాయికి 10 గిద్దలు బియ్యం దొరుకుట కష్టమగుచున్నది పాడుగా ప్రజలు బీదవారు చాలా ఆందోళన పడుతున్నారు. పస్తులుకూడ ఉండవలసివచ్చు నేమనుటకు సందేహము లేదు. కంటికి ప్రభుత్వమువారు చౌకడిపోలు ఏర్పాటు చేసివున్న నిలవ ధాన్యమును సడలించి పంచకము చేయించి ఏర్పాటు చేయవలసినదిగా తాలూకా ప్రజలు కోరుచున్నారు. (స్వ. వి.)

కంచాలమ్మ గండి చెరువు స్కీము

ప్రారంభించ వచ్చునని ఆర్థికమంత్రి ప్రకటన

(స్వకీయ విలేఖరి)

కడప, ఆగస్టు 11: కంచాలమ్మ గండిచెరువు ఇరిగేషన్ స్కీమును, "క్షామనివారణ పనులలో ఒకటిగా" ప్రారంభించ వచ్చునని మద్రాసు ఆర్థిక మంత్రి సి. సుబ్రమణ్యంగారు, రాయచోటి పి. డబ్ల్యు. డి. బంగళాలో యివాళ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు.

"అయితే" ఈపనిఎప్పుడు ప్రారంభింపబడేదీ ఖచ్చితంగా చెప్పలేదు. క్షామనివారణ కార్యక్రమంక్రింద ప్రభుత్వం యీ పని ప్రారంభించుటకు అభ్యంతరమేమీ ఉండదు" అని మంత్రిగారన్నారు.

మద్రాసుప్రభుత్వం సేకరించిన 5 కోట్ల ఋణంలో, యీ జిల్లాయిచ్చిన మొత్తమును, ఈ జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులకు వినియోగించ గూడదా అని మా విలేఖరి సూచించగా, క్షామంతో పీడింప బడుతున్న జిల్లాలో పని ఎక్కువపడబ్బు ఖర్చు పెడుతుండగా ఈ సూచన అనవసరమని, అయినా, ఏజిల్లాలో పనులైనపడబ్బు ఆ జిల్లాకే వినియోగించ టమన్నది మంచి సంప్రదాయం కాబోదని అన్నారు. ఈ పత్రికా విలేఖరుల సమావేశంలో రాజమైనపోటిరెడ్డి ఎం. ఎల్. ఎ. గారు, కండిపోట ఇరిగేషన్ ప్రాజెక్టు యీ జిల్లారైతులకు చాలా ప్రయోజనకారి కాగలదని అన్నారు. చిత్తూరు కడప జిల్లాలలో మీ పర్యటనానుభవాలేమిటి అని అడిగగా, రాయచోటి తాలూకాలోకంచిచిత్తూరు జిల్లా మదనపల్లి తాలూకాలో వేరకరువుపరిస్థితులు దారుణంగా ఉన్నాయని, మంచినీటికిగూడా కరవుయేర్పడిందని, మంత్రిగారన్నారు పైన్యంబచ్చిన, బావులు లోతుత్రవ్వెంతవరకూ, రాయచోటి తాలూకా పరిస్థితి యిలాగే ఉందేదని మా విలేఖరి అయ్యవలే అనగా "ఉండి ఉండవచ్చు, మదనపల్లి లో మంచినీటికి గూడా కరవు దారుణంగా ఉంది" అని జవాబుచెప్పారు.

తిరిగి వై. ఆదివారాయణరెడ్డి, ఎం. ఎల్. ఎ. గారు రాయచోటి తాలూకా స్థితిగతులను మంత్రిగారికి వివరించారు. కొద్దిరోజుల పాటు యిలాగే వర్షాలు కురవకపోతే పరిస్థితులు విషమిస్తాయని తెలియజేశారు.

ఆంధ్రరాష్ట్ర సత్యాగ్రహ నూత్న కార్యక్రమం

రైళ్లుఆపుట; టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేయుట

విజయవాడ, ఆగస్టు 12: ఆంధ్రరాష్ట్ర సత్యాగ్రహము యీ 15 తేదీ నుండీ తీవ్రతరం చేయడానికి స్వామి సీతారాం సమగ్రమైన కార్యక్రమం తయారుచేసినట్లు సోషలిస్టుపార్టీ వర్గాల ద్వారా తెలియవచ్చింది. ఈ కార్యక్రమంలో ముఖ్యాంశాలు. రైలుపెట్టెలలో గొలుసులు లాగి, పోతూ పోతూన్న రైళ్లను ఆపడం, టిక్కెట్లు లేకుండా రైళ్లలో ప్రయాణం చేయడం, టిక్కెట్లు లేకుండా పాటుఫారముల మీదికి వెళ్లడం, ప్రభుత్వకార్యాలయాలముందు పికెటింగ్ చేయడం. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల సెక్రటేరియట్లముందు శాసనసభాధివేశనాలముందు తక్షణం ఆంధ్రరాష్ట్రం నిర్మించాలని నినాదాలతో సత్యాగ్రహం చేయడానికి సత్యాగ్రహులు జట్టును పంపడం. (పి. టి. ఐ.)

మద్రాసులేని ఆంధ్ర రాష్ట్రం నిరుపయోగం

మడకశిరా తాలూకా కాంగ్రెసు తీర్మానం

హిందూపురం, ఆగస్టు 10: మడకశిరాతాలూకా కాంగ్రెసు కార్యవర్గం ఇటీవల గోవిందాపురములో సమావేశమై మద్రాసులేని ఆంధ్రరాష్ట్రం నిరుపయోగమని, అట్టి ఆంధ్రరాష్ట్ర నిర్మాణము రాయలసీమవారి శ్రేయస్సుకు హానికరమని, మద్రాసుపట్టణ విషయం నిర్ణయమగువరకు ప్రస్తుత పరిస్థితులలో ఆంధ్రరాష్ట్ర నిర్మాణం అనావశ్యకమని తమ అభిప్రాయం తెలుపుతూ ఒక తీర్మానం ఆమోదించారు.

"మడకశిరా తాలూకాకు ముఖ్యపట్టణముగావుండి 7000 జనాభా కలిగియున్నది ఈపట్టణమున బాలికలకు వసతిగతివరకే విద్యాభ్యాస సౌకర్యములు కలవు. అంతకుపైన విద్యనభ్యసింపగోరు బాలికలకు బాలుర ఉన్నతి పాఠశాలలో సౌకర్యములు తక్కువకాకను బీదబాలికలకువ్యయమెక్కువ అందుచేత మడకశిరాలో బాలికల ప్రాథమికోన్నతి పాఠశాలను ఏర్పాటు చేయుట అత్యావశ్యకము ఈ విషయమై వెంటనే విద్యాశాఖవారును, జిల్లాబోర్డువారును తగుచర్య గైకొనవలెనని ప్రార్థిస్తూ తీర్మానించారు. గోవిందపురంలో ఒక హైయర్ ఎలిమెంటరీ స్కూలు స్థాపించవలసినదిగా జిల్లాబోర్డును అర్థిస్తూ ఇంకొక తీర్మానము చేశారు అనంతపురం జిల్లాబోర్డు పాలనలో ఉపాధ్యాయుల మార్పుల విషయములోను, గ్రేడుల సమసరించి ఉద్యోగములిచ్చు విషయములో ఒకపద్ధతి గాని, ఒకనీతిగాని వున్నట్లు అగపడుటలేదనియు. కేవలం వ్యక్తులు నిపారసులపైనను, మరికొన్ని కారణాలవల్ల చేపైపనులు జరుగుచున్నట్లు తమ సంఘమునకు తెలియవచ్చినదనియు, ఈవిధానములో పోరులేని బీద ఉపాధ్యాయులకు చాలా అన్యాయము జరుగుతున్నదనియు, అనంతపురం జిల్లాబోర్డు కాంగ్రెసు పార్టీ పరిపాలనలో నుండటంవల్ల కాంగ్రెసుప్రతిష్ఠకు భంగము కలగుననియు తమ విభారమును వెలిబుచ్చుతూ జిల్లాబోర్డు అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు ఈవిషయములో తగు చర్య తీసుకోవలసినదిగా ప్రార్థిస్తూ ఇంకొక తీర్మానం చేశారు. స్వ. వి.

ప్రొద్దుటూరు మునిసిపల్ ఎన్నికల వాయిదా

(స్వకీయ విలేఖరి)

ప్రొద్దుటూరు, ఆగస్టు 10: ఓటర్ల పట్టీలు తయారు కానందునను అవి అచ్చు వేయించుటకు వ్యవధికావలసి ఉన్నందునను యింకా కొన్ని కారణముల మూలంగానూ మునిసిపల్ ఎన్నికలు వాయిదావేయమని, మునిసిపల్ కమీషనరు ప్రభుత్వానికి వ్రాసినపట్టి తంగా యీ మునిసిపాలిటి "గ్రేడు"లో చేర్చుతూ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. అందువల్ల ఎన్నికలేదీలు ఈ క్రిందివిధంగా మారినది.

నోటీసు ప్రచురణతేదీ ఆగస్టు 28 నామినేషన్లు సెప్టెంబరు 5-వ తేదీ ॥ 6-వ తేదీ ॥ 8-వ తేదీ నామినేషన్లు పరిశీలన తేది ॥ 9-వ తేదీ అపీళ్ళు లేనియెడల నామినేషన్లు పత్రికేషను ॥ 18 తేదీ అపీళ్ళు ఉన్నయెడల ॥ 17 తేదీ పోలింగు తేది అట్టా ॥ 6-వ తేదీ పోట్ల లెక్కింపు అట్టా ॥ 7-వ తేదీ.

కొవ్వూరు తాలూకా కాంగ్రెసు ఆడ్‌హాక్ కమిటీ

కొవ్వూరు, ఆగస్టు 10: ఈ తాలూకా కాంగ్రెసు ఆడ్‌హాక్ కమిటీకి యీ దిగువవారిని కోఆప్టు చేసుకొనడమైనది.

ముద్దుకూరు వెంకట్రావు, ముల్లంగి అమ్మిరాజు, కాకా శ్రీనివాసాచారియార, పందినపు వీరవెంకట్రాయుడు, పోలుమాటి బాలేశ్వరావు, చేకూరి వెంకటపతిరాజు, కేశిరాజు వెంకటపర్వతం, రాపిపాటి పర్వతరాయణగన్న మరి వెంకటేశ్వరరావు కంటిపూడి పర్వతంహనూర్తి, ముద్దుకూరి వీరాస్వామి, వేగి వీరన్న, బూరుగుపల్లి సూర్యనారాయణ, అయ్యల వహోల్ సాహెబు కంధింపెట్టు రామారావు గారలు.

బుడమేటివుంపు నివారణస్కీము: పబ్లిక్ వర్క్స్ మంత్రి చేస్థలపరిశీలన

చంద్రగూడెం రిజర్వాయరుస్కీమునుపంచవర్ష ప్రణాళికలో చేర్పించాలని రైతుల విజ్ఞప్తి

[ఆంధ్రపత్రిక విలేఖరి]

విజయవాడ, ఆగస్టు 11: మద్రాసు ప్రభుత్వ పబ్లిక్ వర్క్సుశాఖా మాత్యులు శ్రీ యస్. రంగారెడ్డిగారు నిన్న ఉదయం యిక్కడికి వచ్చారు. బుడమేటి ప్రాంతాన్ని దర్శించారు.

బుడమేటి వరద నష్టాన్ని నివారించుటకు ప్రభుత్వం వెంటనే పూనుకోవాలని బుడమేటి రైతుసంఘం, కృష్ణాజిల్లా రైతుసంఘం తిరిపున విజ్ఞప్తులు సమర్పింప బడినవి.

బుడమేటి స్కీము పూర్తిగా అమలు జరిపినయెడల ఘంటూరు ఒకలక్షం యకరాలభూమిసాగుకాగలదని, ముఖ్యంగా వరదలు వచ్చినప్పుడు పంటభూములు మునిగిపోకుండా అవుచేయ బడగలదని దీనివలన అధికాహారోత్పత్తికి చాలదోహదం చేయబడగలదని విన్నవించారు. యీ స్కీము అమలు జరుపుటకు కావలసిన ధనంలో కొంత మొత్తాన్ని యీ ప్రాంతి ప్రజలు ప్రభుత్వానికి ఋణంగా యివ్వగలరని గూడా అన్నారు.

చంద్రగూడెం రిజర్వాయరు స్కీమును పంచవర్ష ప్రణాళికలో చేర్పించవలసినదిగా భారత ప్రభుత్వానికి శిఫార్సు చేయవలసినదిగా మద్రాసు ప్రభుత్వాన్ని కోరారు.

బుడమేటినీటిని కృష్ణానదిలోనికిమరలించినచో బుడమేటి వరదలవల్ల మునిగిపోయే పంటభూములకు చాల మేలు కలుగుతుందని, బుడమేటి ముంపుప్రమాదం తప్పింపబడగలదని, యీ విధంగా మరలించుటకు ఘంటూరు 15 లక్షల రూపాయలకంటె ఎక్కువ గాదని అన్నారు.

నందికొండను పంచవర్ష ప్రణాళికలో చేర్చాలి

నందికొండ ప్రాజెక్టు కమిటీ తరపున ఒక విజ్ఞాపన సమర్పిస్తూ కృష్ణా పెన్నారు ప్రాజెక్టు నిర్మాణం మానివేయాలనీ, ప్లానింగు కమీషను వారికి పంచవర్ష ప్రణాళికలో సిఫార్సు చేయవలసినదిగా మద్రాసు ప్రభుత్వాన్ని నందికొండ ప్రాజెక్టుకమిటీ పక్షాన కార్యదర్శి మహబూబ్ అదంగారు కోరారు.

1930 సంవత్సరంలోనే మద్రాసు, హైదరాబాదు ప్రభుత్వాలు సంయుక్తంగా పరిశీలనజరిపి నందికొండవద్ద రిజర్వాయరుకట్టుటకు స్థలాన్ని నిర్ణయించాయనీ, ఆంధ్రులకు అన్యాయం చేసే కృష్ణా పెన్నారు ప్రాజెక్టును శిఫార్సు చేస్తూ, నందికొండ ప్రాజెక్టు పరిశీలన జరగలేదు కాబట్టి శిఫార్సు చేయుటకు వీలులేదని అనుట సుంటే సాటు కాగలదని అన్నారు.

మైనరు ఇరిగేషన్ స్కీముల అమలు పర్చాలి

కృష్ణాజిల్లా కృషికర్ లోకపార్టీ తరపున శ్రీ కె. వెంకటేశ్వర్లు, పి. అప్పలాచారి గారలు మంత్రిగారికి ఒక విజ్ఞాపన చేస్తూ జిల్లాలోని చిన్న చిన్న యిరిగేషను పనులను అమలుజరపాలనీ చెరువుల మరమ్మత్తులు చేయించాలనీ, వెంటనే బుడమేరు, కొల్లేరు, ఉప్పేరు స్కీములు అమలుజరపాలనీ, నందికొండ ప్రాజెక్టును పంచవర్ష ప్రణాళికలో చేర్చుటకు శిఫార్సు చేయవలసిందని కోరారు. జిల్లాలో ప్రతిపర్కాలోను పశువైద్య శాలలు నెలకొల్పాలనిగూడా కోరారు.

ఆంధ్రపవర్ సిస్టం ఉద్యోగుల విన్నపి

ఆంధ్రా పవర్ సిస్టం ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ డి. జానకిరాజు గారుఒకవిజ్ఞాపన సమర్పిస్తూ తమ యూనియన్‌ను గుర్తించాలనీ, ఉచిత వైద్యశాలలు నెలకొల్పాలనీ, 1942 సంవత్సరం మార్చినుండి ప్రతివర్కుయకు కంట్రిబ్యూటరీ ప్రావిడెంటుఫండును ఏర్పాటుచేసి జాటినుండి రావలసిన బోనసును ప్రావిడెంటు ఫండుక్రిందకు తీసుకొనవలయునని, ప్రస్తుతము ఒక సంవత్సరము రెగ్యులర్ సర్వీసు పూర్తిచేసిన శాశ్వతోద్యోగుల నందరినీ ఖాయంచేసి, మిగిలిన ఇ. ఎస్. ఎస్. స్టాఫ్‌వలె అన్నిసౌకర్యములు పొందునట్లు చేయవలసినదిగాను, వర్కర్లు అందరికీ ఉచిత గృహవసతి కల్పించాలని, కేంద్రవేతన నిర్ణాయక సంఘ శిఫార్సులను అమలుజరపాలని, మిగ్గు అలవన్సు ఇవ్వాలని మొదలగు సౌకర్యములు కల్పించవలసిందిగా మంత్రి గారిని కోరారు.

తగు సహాయం చేయగలనని మంత్రిగారు సమాధానం చెప్పారు.

ట్యూనీసియా సహాయానికై హైదరాబాదులో వసూళ్లు

హైదరాబాద్, ఆగస్టు 11: హైదరాబాద్‌లోని ట్యూనీసియా సహాయ సంఘంవారు సేకరించిన 3 వేల రూపాయలు చేశారు. ఈమొత్తం ట్యూనీసియా ఆపీసు వారికి రేపు ఆయన కలకత్తాకు ప్రయాణమయ్యేలోపుగా సమర్పింపబడుతుంది

ఎర్రజొన్నల ధర తగ్గించాలి

పీరవల్లి తాలూకా చవకడిపోలవారి కోరిక

కొవ్వూరు, ఆగస్టు 12: పీరవల్లి తాలూకా చవకడిపోలవారు నిన్న నిక్కడ కె. జగన్నాథంగారి అధ్యక్షతను సమావేశమైనారు. చవకడిపోలలోని ఎర్రజొన్నల నిలవలధర తగ్గించాలనీ, ఈ తగ్గింపువల్ల కలిగేనష్టాన్ని భర్తీచేయటానికి బోగస్ వ్యాపారస్థుల కచ్చివట్లే చిల్లర వ్యాపారస్థులకు కూడా పబ్లిక్‌డీలు నుండకూడదు చేసేందుకు కలెక్టరుకు అధికారమివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

పాల్వంచ తహసీల్దారుకు పిడ్కిలు

కొత్తగూడెం, ఆగస్టు 10: యీ నెల 6 వ తేదీ వుదయం పాల్వంచ తాలూకా తహసీల్దారు కె. దామోదరరెడ్డిగారి పదవీవిరమణ సందర్భంలో పాల్వంచతాలూకా గ్రామోద్యోగుల సంఘంవారు కొత్తగూడెం సి. ఇ. ఆర్ క్లబ్బులో విడ్కోలు విందు, సభ జరిపారు

డిప్యూటీకలెక్టరు వెంటయ్యగారు సభాధ్యక్షతవహించారు. గ్రామోద్యోగుల సంఘ ఉపాధ్యక్షులు కొండపల్లి రామారావుగారు విడ్కోలుపత్రం సమర్పించారు కాస్త్రీయ ఉపమ హేశ్వరరావుగారు అభినందన పత్రాన్ని అందజేశారు. ప్రతాపరెడ్డి (తహసీల్దారు) గారు, సభాధ్యక్షులు కలెక్టరుగారు ఇంకా ఇతర ప్రముఖులు దామోదరరెడ్డిగారి సమాజ సౌశీల్యాలను ప్రశంసించారు. క్రిమాన్ నల్లాని చక్రవర్తుల వేంకటాచార్యులు తాము చక్రవర్తుల పద్యాలను చదివి ఉపన్యసించారు.

విజయవాడ రైల్వే ఆఫీసుల ముందు సోషలిస్టుల పికెటింగ్

విజయవాడ, ఆగస్టు 11: ఆంధ్రరాష్ట్ర సోషలిస్టు సత్యాగ్రహదళం శ్రీ అనుమాలు శెట్టి రామారావుగారి నాయకత్వాన శ్రీయుతులు అంజనేయులు, బి. మాధవరావు, భారతజేవి వెంకటశాస్త్రి, జి. బుచ్చిబాబుగారలు యీరోజు స్థానిక ప్రభుత్వ కార్యాలయాలముందు, రైల్వే ఆఫీసులముందు ప్రభుత్వ కార్యకలాపాలు మాతృభావమైన తెలుగులో నెజరపాలని, వెంటనే ఆంధ్ర రాష్ట్రం నిర్మించాలనీ, నినాదాలు చేశారు.

కృష్ణాజిల్లా సోషలిస్టుపార్టీ బుఱ్ఱకథ దళంవారు నిన్నరాత్రి విజయవాడ దుర్గ గుడిదిగ్గర, రామలింగేశ్వర స్వామి గుడివద్ద ఆంధ్రరాష్ట్ర గీతాలను గానం చేస్తూ సత్వర ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి జరుగుచున్న సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొనవలసినదిగాను, ఉద్యమాన్ని జయప్రదం చేయుటకు విరివిగా విరాళాలివ్వ వలసిందిగాను ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నిరసన దీక్ష విరమణ బందరు జైలుకు ఖైదీలమార్పు

స్థానిక సబ్ జైలులో ఉంచబడిన 47 సోషలిస్టు సత్యాగ్రహులలోను కొందరు తమపై విధించిన జరిమానాలను వెల్లించి యీరోజు విడుదల పొందిరి. మిగిలిన కృష్ణాజిల్లా సోషలిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ పాతురు వెంకటేశ్వరరావుగారుగూడా గలరు.

నిన్న ఉదయం, తమను రాజకీయ ఖైదీలుగా పరిగణించనందుకు నిరసనగా నిరాహారదీక్ష వహించిన 47 సోషలిస్టు సత్యాగ్రహులు యీరోజు యీదీక్ష విరమించివేసినట్లు సబ్ జైలు సూపరింటెండెంటుగారు అన్నారు. యిక్కడ సబ్ జైలులో వసతిలేకపోవడం వలనే బందరు జైలుకు తరలు మారుస్తున్నారు.

ఆంధ్ర సిమెంటు కంపెనీ

జీతాలు పెంచాలని ఉద్యోగుల విజ్ఞాపన

విజయవాడ, ఆగస్టు 11: ఆంధ్ర సిమెంటు కంపెనీ ఉద్యోగుల యూనియను పదవకార్యక్షమ సమావేశం లో జీతాలు పెంచాలనీ, వసతి గృహాలు యివ్వాలనీ, తదితర సౌకర్యములు కల్పించవలసిందనీ మేనేజమెంటుకు, అందుకు సంబంధించిన ఉద్యోగులకు విజ్ఞాపనలు చేయుటకు కార్యవర్గానికి అధికారము యిచ్చారు.

యూనియన్ అధ్యక్షులు శ్రీ పి. ఎస్. ఆర్. ఎ. వి. ప్రసాదుగారు అధ్యక్షత వహించారు.

ఈక్రింది కార్యవర్గం ఎన్నుకోబడింది: అధ్యక్షులు: శ్రీ కె. వి. ఎ. ఎస్. రాజు, ఉపాధ్యక్షులు అబ్దుల్ నబి, ప్రధాన కార్యదర్శి: ఎస్. వి. సుబ్బరాజు, సహాయ కార్యదర్శి కె. వెంకటేశ్వరరావు, కోశాధికారి వి. రామలింగయ్య. 18 మంది గల కార్యవర్గమునూడి ఎన్నుకోబడింది.

పశ్చిమగోదావరి జిల్లాలో ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించాలని భారతప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

కర్నూలు తాలూకా ప్రాథమికోపాధ్యాయుల కోర్కెలు

కర్నూలు, ఆగస్టు 11: ఈతాలూకా ప్రాథమికోపాధ్యాయుల సంఘ కార్యవర్గ సమావేశము యిటీవల కర్నూలులో జరిగినది. సమావేశంలో యీ దిగువ తీర్మానాలు చేశారు. ఘనకమీషను నిర్ణయించిన స్కేళ్లను ప్రాథమికోపాధ్యాయులకు ప్రభుత్వం వెంటనే వర్తింపచేయాలి. ఉపాధ్యాయులపై వృత్తిపన్ను తొలగించాలి, సస్పెండు చేయబడిన ఉపాధ్యాయుల సర్టిఫికెట్లను పునరుద్ధరించి వారికి ఉద్యోగాలీయాలి. ప్రస్తుతం ఉద్యోగాలలోఉన్న ఉపాధ్యాయుల బిడ్డలకి గాక రిటైర్ అయిన ఉపాధ్యాయుల బిడ్డలకుగూడా హైస్కూలులో కాలేజీలలోగూడా ఉచిత విద్యాసౌకర్యం కల్పించాలి ఎయిడెడ్ స్కూళ్ళ మేనేజర్లు ఉపాధ్యాయులకు కివ్వవలసిన 8/-లను ప్రభుత్వమే యివ్వాలి. ఎయిడెడ్ స్కూళ్ళ ఉపాధ్యాయులకు బోర్డు స్కూళ్ళ ఉపాధ్యాయులకు వలె సం॥మునకు 1-0-0 ఇంక్రిమెంటు యివ్వాలి. వివిధ మేనేజమెంట్లను రద్దుచేసి, ప్రభుత్వం, ఒకే మేనేజమెంటు క్రింద ఎయిడెడ్ పాఠశాలలను నిర్వహించాలి. రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్‌ను గుర్తించాలి."

తాలూకా ప్రాథమికోపాధ్యాయ మహాసభను కోడుమూరులో జరుపుటకు నిర్ణయిస్తూ ఆహ్వానసంఘమును ఎన్నుకొన్నారు. (ఓ. వి.)

అదాయపు పన్ను కట్టలేక ఆత్మహత్య

బళ్ళారి, ఆగస్టు 11: కైప్పెజ్ కంట్రాక్టరు వర్తకుడునగు ఎం. పరసయ్య అనువతడు 52 వేల రూ. ల ఆదాయపు పన్ను కట్టలేక మొన్న గురువారం నాడు ఆదాసిలో తుపాకితో కాల్చుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు.

కుటుంబంలో అతనికి అతని మేనల్లుడికి తగాదా రావడంగూడా ఒక కారణమట. పరసయ్య చనిపోయే ముందు ఒక లేఖ వ్రాసిఉంచాడు. అందులో మిగతా కారణా లేమిఉన్నా ఆదాయపుపన్ను విపరీతంగా విధింపబడడంచేతనే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు అందులో వ్రాశాడు. (పి. టి. ఐ.)

గోదావరి గట్టున నిరశనదీక్ష

భద్రాచలం, ఆగస్టు 12: సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణం సాధించుటకొరకు స్వామి సీతారాం ఆదేశం ప్రకారం, దుమ్ముగూడెం కాంగ్రెసు వాది, తీతలి కొమిరెడ్డిగారు, గోదావరి గట్టున ఆంజనేయ మంటపంలో యీ ఉదయం 7-30 Kolle నుంచి నిరశనదీక్ష, మౌనవ్రతం ప్రారంభించారు. కొమిరెడ్డిగారు, తమ యీ దీక్షను గురించి, భారతప్రధానికి మదరాసు ముఖ్యమంత్రికి, స్థానిక అధికారులకు, తాలూకా కాంగ్రెసు వారికి ఎరుక పర్చారు. తాలూకా కాంగ్రెసు అధ్యక్షులగు కోటగిరి కొండలరావుగారు సభాధ్యక్షులుగా, ఆంధ్రరాష్ట్ర ఉద్యమానికి, తాను, తన సహచరులు సంపూర్ణంగా తోడ్పడెదమని, ఆంధ్రులు యీ వస్త్రంధరి, కులవివక్షత పార్టీ విభేదాలతో నిమిత్తంలేకుండా, సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి ఏకంగా కృషి చేయాలని, లేకపోతే ఆంధ్రులకు మోక్షం లేదని అన్నారు. ఆంధ్రరాష్ట్రం రాకపోతే, ఏజెన్సీ ప్రజలకు అభివృద్ధి అంటూ ఉండదనీ, కాబట్టి ఏజెన్సీ ప్రజలు ఆంధ్రరాష్ట్రోద్యమానికి సంపూర్ణంగా తోడ్పడాలని అన్నారు.

తిరుపతికి మైసూరు మహారాజా రాక

తిరుపతి, ఆగస్టు 9: తిరుపతి వేంకటేశ్వరస్వామి దర్శనార్థం మైసూరు రాజప్రముఖు, కుటుంబసహితంగా స్పెషల్ రైలులో గతరాత్రి రేణిగుంటమీదుగా యీవటికి వచ్చారు. రేణిగుంట వద్ద చిత్తూరుజిల్లా కలెక్టరు వారికి స్వాగతమిచ్చారు. ఈ ఉదయం మహారాణీ సమేతంగా తిరుమల వెళ్లారు. రాజప్రముఖు బంధువులు, తిదితర పరివారం వారి వెంట వెళ్లారు.

తిరుమలలో దేవస్థాన ధర్మకర్తల బోర్డు అధ్యక్షుడు త్యాగరాజ మొదలియారు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు సి. అన్నారావు, ప్రభృతులు దేవాలయ మర్యాదలతో వారికి స్వాగతమిచ్చి, స్వామి సన్నిధికి తీసుకొని వెళ్లారు.

పూజానంతరం రాజప్రముఖు, పరివారము తిరుచానూరు వెళ్లి అక్కడి నుండి రేణిగుంట మీదుగా కాళహస్తికి వెళ్లారు.

సభలు, సమావేశములు

గుంటూరుజిల్లా వ్యవసాయకూలీ కాంగ్రెసు కార్యకర్తలసభ యీ 16 వ తేదీ ఉదయం 10-వ గంటలకు గుంటూరు జిల్లా కాంగ్రెసు కార్యాలయములో ఆంధ్రప్రదేశ వ్యవసాయకూలీ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వి. సి. కేశవరావుగారి అధ్యక్షతను జరుపుటకు నిర్ణయించడమైనట్లు జిల్లా వ్యవసాయకూలీ అడ్‌హాక్ కమిటీ అధ్యక్షులు జి. కోటయ్యగారు వ్రాస్తున్నారు.

పశ్చిమకృష్ణాజిల్లా వ్యవసాయకూలీ కాంగ్రెసు సర్వసభ్యసమావేశం అగస్టు 17 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విజయవాడలోని పశ్చిమకృష్ణా జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో జరుగనుందని అధ్యక్షులు శ్రీ చేకూరి పాపయ్య వెంకటరత్నంగారు గారు ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ వ్యవసాయ కూలీ కాంగ్రెసు కార్యవర్గ సమావేశము యీనెల 16 వ తేదీ సాయంత్రము 5 గంటలకు విజయవాడలోని ఆంధ్ర రత్నభవనంలో జరుగుతుంది. స్వ. వి.

అంబాజీపేట బియ్యం మిల్లుపై సర్చార్జీ విధింపు

అక్రమమనిజిల్లామునసబుతీర్పు

అమలాపురం ఆగస్టు 11: అంబాజీపేట పీ. శారదాం బియ్యం మిల్లుపై 2800/-ల చిల్లర, సర్చార్జీ విధించినందున, మిల్లుతరపున ప్రభుత్వం పైదావా వేయగా, యీ సర్చార్జీ విధింపు అక్రమమని, సర్చార్జీ క్రింద వసూలు చేసిన డబ్బు వాదికిచ్చి వేయాలని జిల్లా మునసబుగారు యిచ్చిన తీర్పు చెప్పారు

1947, 48 సం॥ రములలో ధాన్య సేకరణకు విక్రయమునకు ప్రభుత్వం వద్ద లైసెన్సు పొందియున్నామని, ధాన్యం సేకరించిన తరువాత కొత్తగోదావరి జిల్లా కలెక్టరుగారు, జిల్లాధరను మణుగు 1కి 0-12-0గ అ తరువాత 1-8-0కు 2-0-0 పెంచి, తనవద్ద నిల్వ ఉన్న ధాన్యమునకు యీ పెంచింపబడిన ధరప్రకారం సర్చార్జీ కూడా డబ్బు కట్టాల్సిందిగా ఆజ్ఞాపించారని, కాబట్టి యీ సర్చార్జీ విధింపు, అక్రమమని తీర్పు యివ్వవలసిందిగా బాదితదారు పిటిషనులో కోరాడు

ప్రభుత్వం తరపున ప్రతివాదులు (జిల్లా కలెక్టరు) వాది, ప్రభుత్వం యొక్క యేజంటు మాత్రమేనని, అందువల్ల ప్రభుత్వ ఉత్తర్వులకు కట్టుబడి ఉండాల్సినవారేనని, కలెక్టరు ధర హెచ్చిస్తూ చేసిన ఉత్తర్వువల్ల కలిగే ప్రయోజనం ప్రభుత్వం పొందినవలెనే గాని, వాది పొందడానికి అవకాశమేని, రైతులకు బోనసు యివ్వడానికి ధర హెచ్చింపబడిందని వాదించారు.

వారి స్వంతి పెట్టుబడిలో, లాభనష్టాలకు సిద్ధపడి, వ్యాపారం పూనిస్తున్నాడు. కాని, అతను ప్రభుత్వ ఏజెంటుగాక, లైసెన్సుదారు మాత్రమేనని, ధాన్యం ధర హెచ్చింపుకు ప్రభుత్వమే కారణమైనా, ఆ హెచ్చింపువల్ల కలిగే లాభం, వాదికి పొందవలసిందేనని జిల్లా మునసబుగారు తీర్పు చెప్పారు.

ఆహార ధాన్యముల కంట్రోలు ఆర్డరు ప్రకారంగాని, సెంట్రల్ ఎస్సెన్షియల్ సర్వీస్ చట్టం ప్రకారంగాని ధర హెచ్చింపచేయడానికి, తాత్కాలిక సర్చార్జీ విధించడానికి కోర్టువుకల్పించడం లేదని పైగా కలెక్టరు ఆర్డరు నోటిపై కాలిని ఉండగా, అలాంటి దేమీ లేకుండున, యీ ఆర్డరు అక్రమము, చట్ట విరుద్ధము అని తీర్పులో పేర్కొన్నారు.

గోదావరి వరదలు

ఆంధ్రదేశములోని పలుప్రాంతములలో గల తమ కంపెనీ సేల్సుదళములను సూపర్వైజ్ చేయుటకు ఇద్దరు ఆంధ్ర ఇన్‌స్పెక్టర్లు, ఒక బ్రిటిష్ కంపెనీకి కావలెను. దరఖాస్తుచేయుటకు 30 సంవత్సరముల వయసుగల, లోగడ అధిక ప్రయ

క్రీడారంగం:

గ్లాస్టర్ షైర్ పై ఇండియా విజయం

ఉమ్రిగర్ అరగంటలో 35 పరుగులు తీయుట

చెల్టెన్‌హాం, ఆగస్టు 13, గ్లాస్టర్ షైర్ క్రికెట్ టీముపై ఇండియా టీము నేడు అట ఆఖరులోజున విశేషమైన విజయం పొందింది.

ఇండియా టీము నేడు తమ మొదటి ఇన్నింగ్సు కొనసాగించటం ప్రారంభించి, మొత్తం 188 పరుగులకు అంతా అవుటు అయారు.

పిమ్మట గ్లాస్టర్ షైర్ రెండో ఇన్నింగ్సు ప్రారంభించి 7 వికెట్లనష్టానికి 47 పరుగులు మాత్రం చేయగలిగారు. ఆటీము కెప్టెన్ సర్ డి. బెయిలీ అంతటితో డిక్లేర్ చేశారు.

ఇండియా గెలవాలంటే 108 పరుగులు చేయవలసి వుంది. రెండో ఇన్నింగ్సు ప్రారంభించి 26 పరుగులు వచ్చేసరికి ఇండియా టీములో ఇద్దరు అవుటు అయారు. అయితే ఉమ్రిగర్ 30 నిమిషాలలో 35 పరుగులు సంపాదించి పోకుండా పెంచాడు. అధికారి ఫడ్కర్ ఏమీ కష్టం లేకుండానే గలిచేందుకు ఇంకా కావలసిన పరుగులు సంపాదించారు.

4-వ టెస్టు ప్రారంభం కానున్న తరుణంలో లభించిన ఈవిజయం ఇండియా టీముకు టానిక్ వలె పని చేయాలి.

మద్రాసు రాష్ట్ర బాడ్మింటన్

మద్రాసు, ఆగస్టు 13: మద్రాసు రాష్ట్ర బాడ్మింటన్ (మిటిల్ కాప్) ఛాంపియన్ షిప్స్ నిన్న సాయంత్రం ముగిసినవి.

సింగిల్స్ ఫైనల్‌లో దస్తగిర్ 15-8, 15-8 తో శాంసన్‌పై గెలిచాడు.

డబుల్స్ ఫైనలులో దస్తగిర్, శాంసన్ 17-14, 15-9 తో బాలరాజ్ కపూర్, మహేంద్ర శీలను ఓడించారు.

మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో జోషీ పతి, సుహాంద్ర శీ 15-7, 7-15, 15-18 తో పండిట్ పతి, బాలరాజ్ కపూర్ లపై గెలిచారు.

ముసలి కుంట గంజి కేంద్రం

ఆహారమంత్రి అసంతృప్తి

ముదనపల్లి ఆగస్టు 11: మద్రాసు ప్రభుత్వ, ఆర్థిక, ఆహారశాఖల మంత్రి సి. సుబ్రమణ్యంగారు నిన్న యిక్కడికి వచ్చి, యీ తాలూకాలో ఇటీవలనే సురిమైన గుర్రంకొండ, కలికిరి, పెద్దమాండ్యం, ముసలికుంట, బంగ్రేపేట, చౌడసముద్రం, తంబళ్ళపల్లె మొదలగు గ్రామాలకు వెళ్లి పరిస్థితులు స్వయంగా చూచారు. ఆయా గ్రామాలలో ప్రభుత్వంవారు నిర్వహిస్తున్న గంజి కేంద్రాలను తనిఖీ చేశారు. ముసలికుంట గ్రామంలో, గంజి కేంద్రమందు లీడులిస్తున్న గంజిని చూచి, మంత్రి సుబ్రమణ్యంగారు, యిలాంటి గంజిని మనుష్యులకివ్వ తగినది కాదని అసంతృప్తి వెల్లడించారు. అధికారులు తక్షణం చర్యతీసుకొని గంజి బాగా ఉండేట్లు చేయాలని ఉత్తర్వు చేశారు. 150 మైళ్ళ ప్రయాణంలో దారి పొడుగునా 10 గ్రామాలను సుబ్రమణ్యంగారు, తనిఖీ చేశారు. (స్వ. వి.)

రామడుగు సీతారామశాస్త్రిగారి మృతికి సంతాపం

తెనాలి ఆగస్టు 10 స్థానిక సంస్కృత కళాశాల, భవనంలో, విద్యార్థి పరిషత్తువారు సమావేశమై రామడుగు సీతారామశాస్త్రిగారి అకాలమరణము నకు సంతాపం ప్రకటించారు. సీతారామశాస్త్రిగారు, యీ కళాశాలలో భాషా పరీక్షయందు ఉత్తీర్ణులై పాలపర్తిపాడు పాఠశాలలో పని చేస్తున్నారు. కాళరాత్రిగ్రస్తులై రాజమండ్రి ఆస్పత్రిలో చనిపోయారు. (స్వ. వి.)

RAJJAB MONTH BEEDI
TRADE MARK
V.S. MR GOUSE BIDI FACTORY, VELLORE

ఘనసారచందిని
ఎరుపు, తెలుపు, పసిమి, చుక్కుగల స్త్రీ, పురుషుల వ్యాధులను అందీ రుచి మరి. సీసా రు 2/4, అనుపానమునకు చందిని అత్తరు సీసా రు 1/- పోస్టేజీ అణాలు. సి. కే ఏ అండ్ కంపెనీ, ఆయుర్వేద నమాజము, పెరిదేవి. (నెల్లూరు జిల్లా)

GRAND REDUCTION SALE
MODEL No 18 STUDY
MODEL No 12 GIDSYRS
CENTRE SECOND RADIUM DIAL FULLY JEWELLED MACHINE Rs 30/ ONLY "CENTRO" Rs 18/ "BASIS" Rs 16/
POCKET WATCH PLAIN Rs 12/ RADIUM Rs 15/- "BASIS" Rs 20/ "RADIUM Rs 25/ 7 JS JEWELS 55/
FREE INDIA WATCH C
POST BAG No 6724, CALCUTTA

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, Madras.

వాయిదా కాంట్రాక్టుల బిల్లుపై సెలెక్టు కమిటీ

పార్లమెంటు ప్రజా ప్రతినిధి సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 11: వాయిదా కాంట్రాక్టులను సెలెక్టుకమిటీ విచారణకు పంపాలని వాణిజ్య, పరిశ్రమల శాఖమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి గారు చేసిన ప్రతిపాదనమును ప్రజా సభవారు నేడు ఆమోదించారు. ఈ కమిటీకి మంత్రి కృష్ణమాచారిగారే అధ్యక్షుడుగా వుంటారు.

శ్రీ జి. ఎల్. బనసాల్ (కాంగ్రెస్ పంజాబు) బిల్లును స్థూలంగా సమర్థిస్తూ బిల్లును అనుపరించి యేర్పడే కమిటీకు అధికారాలు అవసరంగా తగ్గించబడినవనీ, వాయిదా వ్యాపారాన్ని పెద్ద వర్తకులు గుత్తకొనేటట్లు చేయగూడదని అన్నారు. ఈ బిల్లు చిన్న వర్తకులకు లాభదాయకం కాదని పండిత ఉపాధ్యాయగారు అన్నారు. ఏ వస్తువులకు ఈచట్టం వర్తిస్తుందో ఆ వస్తువుల జాబితాను తయారుచేసి బిల్లులో అనుబంధంగా చేర్చాలని శ్రీ ఏ. ఎల్. థామస్ గారు అన్నారు. ఈ చట్టాన్ని అమలు చేసేటప్పుడు ఏ సంఘమూ తమ నిబంధనలను తమ అవసరానికి తగినట్లు అన్వయించకుండా చేయాలని శ్రీ అరుణచంద్ర గుహగారు అన్నారు. ఈబిల్లు వర్తకులకు, వినియోగదారులకు, మార్కెటుకు న్యాయం చేస్తుందని మిస్ అనీ మాస్కరీన్ అన్నది. స్పిక్యులేషన్ వ్యాపారము కొన్ని ప్రాంతాలకు, కొన్ని సరుకులకు మాత్రమే వర్తించాలని త్రిపతిగారు అన్నారు. కొన్ని వస్తువులపై వాయిదా కాంట్రాక్టులను నిషేధించటం కష్టం కావచ్చునని, ఇలా నిషేధించడం ప్రస్తుత చట్టాలకు విరుద్ధం కావచ్చునని మూల్ చంద్ ద్యూ చేశారు అన్నారు.

మంత్రి సమాధానము

మంత్రి శ్రీ కృష్ణమాచారి సమాధానమిస్తూ ఇలా అన్నారు: వాయిదా మార్కెటులో పని చేసే సంఘాల్లో వాయిదా వ్యాపారస్థులను గూడా చేర్చుకుంటాము. వీరు న్యాయాన్యాయ విచక్షణ లేకుండా వ్యవహరించే వారైనప్పటికి, ధనికులకు స్పెక్యులేటర్లు అయినప్పటికి వీరితో భుజాలు రాచుకొనక తప్పదు. ఈ వర్తకంలోనికి ప్రవేశించి ఈ వర్తకాన్ని నియంత్రించడమే మాయుద్దేశ్యము. ఫార్వర్డు మార్కెట్ కమిషను వాణిజ్యశాఖ మంత్రి కార్యాలయంలో అంతర్భాగంగా వుంటుంది. అది ప్రభుత్వశాఖగా పని చేస్తుంది. స్వతంత్ర సంస్థగా వుండదు. కొన్ని మార్కెట్లను తిరిగి తెరవాలని తిరువాన్‌కూరు-కొచ్చిన్‌లో వర్తకం చేసే కొందరు మమ్మల్ని ప్రార్థించారు. ఈ విషయం విచారణలో వున్నది. క్రమమైన వాయిదావ్యాపారాన్ని మేము నిషేధించడంలేదు. సలహా సంఘాన్ని యేర్పరచడంవల్ల మేలే చేకూరుతుంది. వర్తకుల అభిప్రాయాన్ని ప్రభుత్వానికి తెలియజేయడంకంటె ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వానికి తెలియజేయడం యెక్కువ అవసరము.

బిల్లును సభవారు సెలెక్టు కమిటీకి పంపారు.

ప్రధానవస్తువుల చట్టానికి అధ్యక్షుని ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 11: ఒకవారం క్రిందట పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించిన ప్రధాన వస్తువులచట్టము (కొన్ని వస్తువులను ప్రధానవస్తువులుగా ప్రకటించి, వాటి క్రయవిక్రయాల పన్నును క్రమబద్ధం చేసేచట్టం) అధ్యక్షుని అంగీకారం పొందిందని నేడు యిక్కడ తెలిసింది.

ప్రజాపార్టీనుండి రాజీనామా

న్యూఢిల్లీ, ఆగస్టు 11: పార్లమెంటు సభ్యుడయిన బాబూ రామనారాయణ్ సింగుగారు కిసాన్ మజ్దూర్ ప్రజా పార్టీనుండి రాజీనామా యిచ్చారు. దేశంలో అనేక రాజకీయ పక్షాలు వుండడం క్షేమంకాదని, అన్ని పక్షాలతో కూడిన ప్రభుత్వము లేదా ఏ పార్టీకి చెందని ప్రభుత్వం యేర్పడాలని సింగుగారు సూచిస్తున్నారు.

ఫ్రెంచిఇండియానుంచిబంగారం తరలింపు: ముగ్గురి అరెస్టు

నాగపట్నం, ఆగస్టు 11: ఫ్రెంచి స్థావరాలనుంచి ఇండియన్ యూనియన్‌లోనికి దొంగతనంగా బంగారం చేరవేస్తున్న ముగ్గురు వ్యక్తులవద్దనుంచి (అందులో ఇద్దరు మగవారు, ఒక యువతి) 20 వేల రూపాయల విలువగల బంగారాన్ని గతవారం కస్టమ్సు అధికారులు పట్టుకొన్నారు.

బంగారం ధరల్లో అక్కడికీ ఇక్కడికీ ఇదివరలో ఉన్నంత తేడాఇప్పుడు లేకపోయినప్పటికీ ఇటువంటి దొంగ చేరవేతలు అప్పటి మోస్తరుగానే ఇంకా సాగుతూనే ఉన్నాయి. ఇటువంటి చేరవేతలలో నిపుణులు విదేశీ మధ్యవర్తులు ఇండియన్ యూనియన్‌లోనికి ధారాళంగా చేరవేస్తున్నట్లు తెలుస్తున్నది.

మైసూరుకు కృష్ణప్పగారి రాక

బెంగుళూరు, ఆగస్టు 12: యూనియన్ ఆహార డెప్యూటీ మంత్రి యం. వి. కృష్ణప్పగారు రేపు యిక్కడికి వస్తున్నారు. ఈప్రాంతాలలో వారు 4 రోజులుంటారు. ఈ అవకాశంలో వారు యిక్కడి కాటన్ ప్రాంతాలు సర్వేచేయవస్తారు.

'నూలు కంట్రోలు తొలగించాలి'

వార్షిక సభలో వర్తకుల విజ్ఞప్తి

మదరాసు, ఆగస్టు 12: మదరాసు నూలు వర్తకుల సంఘం 14 వ వార్షిక సమావేశం నిన్న సాయంత్రం మెమోరియల్ హాలులో జరిగింది. పరిశ్రమల మంత్రి డా॥ యం. కృష్ణారావుగారు హాజరై యుండినారు.

నిరుటి అధ్యక్షుడు శ్రీ యస్. కె. సుందరరామయ్యర్ గారు సభ్యులకు స్వాగతమొసగుచూ నూలు కంట్రోలును తిరిగి విధించియుండడం తప్పని చెప్పారు. ప్రభుత్వము ప్రస్తుతానికైనా ఎగుమతులను ఆపివేసి కొద్ది కొద్దిగా నూలుకంట్రోలును తొలగించాలని విజ్ఞప్తిచేశారు. నూలుకంట్రోలు తొలగింపు ఆవశ్యకమనే పంగతి ప్రభుత్వానికి తెలియజేయటానికి రాష్ట్రములో నూలువర్తకుల మహాసభ ఒకటి దానిని జరపడం మంచిదని వారు సూచించారు.

కొత్తగా ఎన్నికగాంచిన అధ్యక్షుడు శ్రీ త్రికంచాన్ జమ్నాదాస్ గారు యిటీవల కొన్ని నెంబర్ల నూలు ఎగుమతులపై యుండిన ఆంక్షను తొలగించడంవల్ల కలిగిన ఫలితం సంతృప్తికరంగానుండినదని అందుచేత కంట్రోళ్లను పూర్తిగా ఎత్తివేయాలని అన్నారు.

డా॥ కృష్ణారావుగారు నూలుపంపిణీ ధరమీద కంట్రోలు విధించే అధికారం ఇండియాప్రభుత్వం వారిదైయున్నదనియు కంట్రోలు తొలగించవలెననియే తమ అభిప్రాయమైయున్నదనియు, యీవిషయమై పభవారి విజ్ఞాపనములను తాము ఇండియాప్రభుత్వానికి తెలియజేస్తామనియు అన్నారు.

శ్రీ ఏ. యస్. బాలు చెట్టియార్ వందనము లర్పించారు.

స్వాతంత్ర్య దినోత్సవం

'రాజపుట్' అభివందనం

మదరాసు, ఆగస్టు 13: ఆగస్టు 15 వ తేదీ ఉదయం ఎనిమిదిగంటలకు పబ్లండ్ గ్రౌండువద్ద సైనిక దళాలు, పోలీసుజరిపే పెరిమోనియల్ పెరేడ్‌తోపాటు 'రాజపుట్' అనే భారతీయ నావిక డిస్ట్రాయర్ నుంచి ఫిరంగి అభివందనం ('గన్ సాల్యూట్') ఉంటుంది. ఈ సంవత్సరపు స్వాతంత్ర్య దినోత్సవంలో ఇది ముఖ్యమైన అంశం. ఆ సాయంకాలం ఆ నావ దీపాలతో అలంకరింపబడి 'మరీనా' పసిరంలో నిలచిఉంటుంది. జిల్లాలముఖ్య నగరాల్లో, అధికారోత్సవ సందర్భాల్లో పోలీసులు పెరిమోనియల్ పెరేడును జరుపుతారు. కలెక్టరు అభివందనం (సాల్యూట్) తీసుకుంటాడు.

పాడుపుదృష్ట్యా, కట్టడాలను ప్రత్యేకంగా దీపాలతో అలంకరించవద్దని ప్రభుత్వం నిర్ణయించింది. ఆరోజున భారతీ జాతీయపతాకను విని యోగించే విషయమై ఎట్టి నియమాలూ ఉండవని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయటమైనది. కాని ఉత్సవాలవగానే, పతాకాలను తీసివేయాలి.

విద్యామంత్రి శ్రీ యం. వి. కృష్ణారావుగారు

మదరాసు, ఆగస్టు 13: విద్యామంత్రి శ్రీ యం. వి. కృష్ణారావుగారు 18 తేదీ రాత్రి బయలుదేరి తిరుచిరాపల్లి వెళ్లి 19 తేదీ ఉదయానికి తిరిగి వస్తారు.

ఉత్తరప్రదేశ్‌లో క్షామ పరిస్థితులు

వినోబాభావే ఆందోళన

కాశీ, ఆగస్టు 11: నిన్నటి సాయంత్రం యిక్కడ జరిగిన ఒక ప్రార్థన సభలో ప్రసంగిస్తూ ఆచార్య వినోబాభావేగారు ఉత్తర ప్రదేశ్‌లోని తూర్పు జిల్లాలనుంచి వినవస్తున్న క్షామ పరిస్థితుల వార్తలు తమను చాలా కలవరపరుస్తున్నట్లు చెప్పారు. అట్టి పరిస్థితులనుంచి గడచి గట్టెక్కడానికి గ్రామ పరిశ్రమల పునరుద్ధరణ ఒక్కటే తరుణోపాయమని అన్నారు. తాము విన్న సంగతులను బట్టి అక్కడ ఆహారధాన్యాలకేమీ అంతగా కొదవలేదనీ, అవి బాగానే లభిస్తున్నాయనీ, అయితే వాటిని కొనడానికి ప్రజలవద్ద డబ్బే లేదనీ, ఈవిచిత్రపరిస్థితికి మిల్లులూ ఫ్యాక్టరీలే కారణమనీ, అవి గ్రామీణుల పరిశ్రమలను పాడుచేశాయనీ, తన్మూలంగా పంటలు పాడైపోయిన సమయంలో పరిశ్రమల మూలంగానైనా పొట్ట గడుపుకొంటూ వుండిన ఆ పాడ్కార కూడా ఇప్పుడు లేకపోయిందనీ, యిప్పుడు వారికి పేరే ఎవిధంగా నూడబ్బు సంపాదించి ఆహార ద్రవ్యాలను కొనే యోగ్యత లేకపోయిందనీ ఆచార్య వినోబాభావేగారు వివరించారు. పీడిత ప్రజల మూలంగా ఎన్నికై, చిన్నరకపు మిల్లుయజమానులకు లొంగిపోయి, తమ ఉనికికి హేతుభూతులైన అసలు వారి కష్టాలనే అడుగోక పోవడంచాలా విచిత్రమన్నారు.

కోన ఆదినారాయణగారికి భార్యావియోగం

అన్నవరం తాలూకా కృష్ణాపురం గ్రామప్రముఖుడు, ఆంధ్ర పత్రిక విలేఖరి అనుకోన ఆదినారాయణగారి భార్యశేషమ్మగారు సంవత్సరం నుంచి కాన్సర్ వ్యాధితో బాధపడుతూ, యీ నెల 8 వ తేదీన తుదముట్టినదిట.

కమ్యూనిస్టుల ఆర్థిక రాజకీయ లక్ష్యాలు

లోహియా ఖండన

హైదరాబాదు, ఆగస్టు 11: కాపిటలిజం, కమ్యూనిజం అనే రెండూ కూడ ఇంచుమించు అగాగారి పోయిన సిద్ధాంతాలనీ, ప్రస్తుతం తాము కొత్త ప్రపంచానికి సోషలిజ మొక్కటే ఏకుగడ అనీ సోషలిస్టు వాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా నే డిక్కడ ఒక పత్రికా ప్రతినిధుల సభలో మాట్లాడుతూ చెప్పారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"కమ్యూనిజం యొక్క ఆర్థిక లక్ష్యాలు మంచివేనని, కాని వారి రాజకీయ పద్ధతులు మాత్రమే గర్హింపదగినవనీ కొందరి తలంపు. అది సరియైనదికాదు. వారి రాజకీయ పద్ధతులవలెనే వారి ఆర్థిక లక్ష్యాలుకూడ చెడ్డవే. ఏ సుంటారాకో ఆస్తి స్వామ్యాన్ని రూపుమాపాలని కమ్యూనిస్టులు ఒక వంక కోరుతూనే యింకొకవంక కాపిటలిస్టు పోకడను అలాగే కాళ్ళతం చేయాలని అభిలషిస్తుంటారు."

కమ్యూనిస్టుపార్టీకన్నా కాంగ్రెసు పార్టీ తక్కువ ప్రమాదకరమైందని మీ అభిప్రాయమూ అని అడిగగా, విస్పష్టంగా కాంగ్రెసు కమ్యూనిస్టు పార్టీకన్నా ఎంతో మెరుగనీ, అది ప్రజాస్వామ్యానికి బాగా బద్ధమైందనీ లోహియా అన్నారు. సెక్రూలర్ అంటే వాటుబుత్తిగా సరిపడదు కానిమాన్ సేటుంగ్ అంతకన్నా ఘనుడనని అనలేను. సెక్రూలరు మనం తోడ్పడడమంటే ఏ షియా అంతటా మాన్ సేటుంగ్ అనిర్భావాన్ని త్వరపరచిన వారమౌతామన్న మాటే" అని లోహియా చెప్పారు. కమ్యూనిస్టు పార్టీవారు అవలంబిస్తున్న దౌర్జన్య పద్ధతులను ఆయన నిశితంగా ఖండించాడు. అంతరంగిక వ్యవహారాలలో ముఖ్యంగా ప్రజాస్వామిక దేశాలలో దౌర్జన్య పద్ధతులవల్ల ఎన్నడూ ఎలాటి మేలూ జరగబోదన్నారు.

మొన్న జరిగిన సాధారణ ఎన్నికల్లో పోలీసుల ఓటమికి కారణాలు తెలుపుతూ, ఒక పార్టీగా దాని ఉనికి ఈ 3, 4 గళ్లుగానే కదా అనీ, అంతకుముందు తాము చేసిందల్లా కాంగ్రెసు ప్రతిష్ఠకే ఉపయోగించిందనీ లోహియా గారు చెప్పారు. తమ సిద్ధాంతాలను వారికా ప్రజలలో బాగా నాటుకొనేట్లు పాటుపడవలసియున్నదన్నారు. తమ ఆర్థిక లక్ష్యాలు గాని, రాజకీయపద్ధతులుగాని కమ్యూనిస్టులవాటి వంటివంతే మాత్రమూ కావని వారు ప్రజలకు బాగా విశదపరచవలసియున్నదని ఆయన చెప్పారు.

కె. యం. పి. పార్టీ సోషలిస్టు పార్టీతో కలియడాన్ని గురించి మాట్లాడుతూ ఇందుకు సంబంధించిన ఆఖరు సంభాషణలు త్వరగానే కాటలోగాని, పూనాలోగాని జరుగుతాయని ఆయన వెల్లడించారు. సోషలిస్టు పార్టీసభ్యులు ఎఱ్ఱబోటీలు ధరించడం, తమకెంతమాత్రమూ ఇష్టంలేదని డాక్టర్ లోహియా గారు చెప్పారు. వాలంటీర్లకు యూనిఫారం దుస్తులు విధించడం బాగానే ఉంటుందిగాని పార్టీలోని ప్రతిసభ్యునికీ దుస్తుల నిర్బంధం పెట్టడం సమంజసంకాదని అన్నారు.

ప్రచ్ఛన్న విప్లవదార్ల పట్టివేత

హైదరాబాద్, ఆగస్టు 12: ప్రచ్ఛన్నంగా తిరుగుతున్న ఇద్దరు సుప్రసిద్ధ విప్లవదార్లు చెంచు వాగమ్మ, చెంచు రాములమ్మ అనే వారు మహబూబ్ నగరజిల్లా అచ్చంపేట తాలూకా ఉడిమట్రగ్రామంలో అరెస్టుచేయబడినట్లు అధికారికత్యా తెలియవచ్చింది. వారిచ్చిన వర్తమాన వివరాలను బట్టి అక్షరం అడవిలో ఉన్న ఒక రహస్య భాండారంకూడ కనిపెట్టి పట్టుకొన్నారు. అందులో ఒక తుపాకి, 80 వేర్ల బియ్యం, కొంత పారస్వతం దొరికాయి.

మొన్న 9 తేదీనాడు సూర్యాపేట తాలూకా చందుపట్ల గ్రామానికి చెందిన మంగలి నరసయ్య అనే మరొక ప్రచ్ఛన్న విప్లవకారుడు పోలీసులు దేవరకొండలో పట్టుకొన్నారు.

సికింద్రాబాదుకు రాజేంద్రసింగ్‌జీ రాక

హైదరాబాదు, ఆగస్టు 11: భారత దక్షిణ సేనాధిపతి లెఫ్టినెంట్ జనరల్ మహారాజ్ శ్రీ రాజేంద్ర సింగ్‌జీగారు రాణీ సాహెబాతో పాటుగా ఇవాళ ఇక్కడికి వచ్చారు. ఈయన మూడు రోజులపాటు తనిఖీ పర్యటన చేయ తలపెట్టారు. స్టేషన్ వద్ద ఆయనకు ప్రాంతీయ సేనాని బ్రిగేడియర్ శంకర్ నాయర్, హైదరాబాదు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కె. శ్రీనివాస్, సిటిపోలీసు కమిషనర్ శివకుమార్‌లాల్ ప్రభృతులు చాలామంది స్వాగతమిచ్చారు. ముఖ్యమంత్రి తరఫున ఆయన కార్యదర్శి రామస్వామిగారు అందులో పాల్గొన్నారు.

వెల్లోడీ తిరిగి రాక

సికింద్రాబాద్, ఆగస్టు 12: భారత ప్రభుత్వ అధికార్లతో సంప్రతింపులు ముగించుకొని సంస్థానాధీశులతో కాబోయే ఎం. కె. వెల్లోడీగారు యివాళ మధ్యాహ్నం ఢిల్లీనుంచి హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు స్వామీజీ కూడ ఆ రోజు మధ్యాహ్నం ఢిల్లీనుంచి హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు.

నల్గొండ జిల్లాలో ఆయుధాలు

—(o)—

పోలీసుల స్వాధీనం

హైదరాబాదు, ఆగస్టు 12: ఈ నెల 4 వ తేదీన పోలీసులు నల్లగొండజిల్లాలో రెండు గుహలమీద దాడిచేసి, వివిధరకాల ఆయుధాలూ మందుగుండు సామగ్రి పట్టుకొన్నట్లు అధికార వర్గాలద్వారా ఇవాళ తెలియవచ్చింది.

7 తుపాకులు, ఒక నాటు బాంబు, 219 రౌండ్ల మందుగుండు సామగ్రి, కొంత తుపాకి మందూ ఆ గుహల్లో పోలీసులకు దొరకినవి.

ఆలంపూరులో గాంధీజీ విగ్రహ విధ్వంసం

ఎవడో ఒక పిచ్చివాని పిచ్చి చేష్టలు

హైద్రాబాద్, ఆగస్టు 12: ఆలంపూరులో ఈ నెల 5 తేదీనాడు జరిగిన గాంధీజీ విగ్రహవిధ్వంసం గురించి అధికారవర్గాలలో విచారించగా, అది ఏ దుర్మార్గుల పనీ కాదనీ, ఎవడో ఒక పిచ్చివాని పని అనీ తెలియవచ్చింది.

కర్నూలుజిల్లా పుదూరు గ్రామానికి చెందిన జేవిడ్ అనే ఒక పిచ్చివాడు ఈపని చేశాడట. ఇతనిని 6 తే అరెస్టు చేశారు. అంతకు క్రితం 4 రోజులబట్టి అతడు ఆలంపూరు ప్రాంతాలలో తిరుగుతుండినాడట. అతనిని నిర్బంధించి అడిగినమీదట తెలియవచ్చిన సంగతి యిది. అతడు ఆగాంధీజీ విగ్రహంపద్దకు వెళ్ళి, దానిచేతిలో ఉండి నుకట్టె నిమ్మనని అడిగాడట. దానికి జవాబు లేకపోయేసరికి కర్రతో ఉన్న ఒక రాయి తీసుకొని కసికొద్దీ ఆవిగ్రహాన్ని కొట్టి పాడుచేశాడట.

తెలంగాణాలో శాంతి భద్రతలు

మల్లికగారికి రాజలింగం గారి సూచన

వరంగల్లు, ఆగస్టు 12: సంఘవిద్రోహులు సరిక్కట్టే శాంతి భద్రతలను కాపాడడానికిన్ని, కొన్ని కొన్ని పరిపాలన వ్యవహారాలను క్రమపద్ధతిని పెట్టడానికిన్ని కొన్ని కొన్ని అదనపు ప్రాంతీయవర్గాలకై కృష్ణా, గుంటూరు జిల్లాలను తెలంగాణాతో కలిపివేసి ఒక ఫీఫ్ కమిషనర్ మండలాన్ని ఏర్పాటుచేయవలసిందిగా యం. యస్. రాజలింగంగారు కేంద్ర సి. ఐ. డి. డైరెక్టరు పి. యం. మల్లిక్ గారికి సూచించినట్లు తెలుస్తున్నది.

మల్లిక్ గారు హోంశాఖ గారితో సహా యివాళ హైదరాబాద్ నుంచి యిక్కడికి వచ్చారు. స్థానిక సమస్యలను గురించి చర్చించడానికిగాను రాజలింగం, జనులాపురం కేశవరావు, మాయగీవాచారి, టి. యల్. నరసింహారావు పి. నరసింగరావుగార్లు ఆహ్వానింపబడినారు.

సత్యాగ్రహం అనవసరం

రాజప్రముఖుల రద్దుపై రామానంద వ్యాఖ్య

హైదరాబాదు, ఆగస్టు 13: హైదరాబాదు ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షుడు స్వామీ రామానంద తీర్థగారు ఇవాళ ఇక్కడ ఒక సభలో మాట్లాడుతూ, తమకు పార్టు 'ఏ', రాష్ట్రాలకూ మధ్య ఉన్న తరతమ భావాన్ని తప్పించివేయమని పార్టు 'బి' రాష్ట్రాలు మొత్తంమీద భారత ప్రభుత్వాన్ని కోరాయనీ, అదేగనక అక్షరాలా ఆచరణలోకి వస్తే రాజప్రముఖుల పద్ధతి తనంతతానుగానే చల్లగా తప్పుకొని పోతుందనీ, అటువంటిప్పుడు మళ్లీ కేవలం ఇందుకని ఎవరుగాని సత్యాగ్రహానికి దిగవలసినంతటి అవసరం కనబడదనీ, స్పష్టంగా తెలియజేశారు. వచ్చే జనవరిలో హైదరాబాదులో జరుగనున్న కాంగ్రెసు మహాసభకు అనుకొన్నప్రకారంగా ఏర్పాట్లు జరుగుతూనే ఉన్నాయనీ, ఎ. ఐ. సి. సి. కార్యాలయం దిల్లీనుంచి వాటికి హైదరాబాదుకు కూర్చబడుతుందనీ కూడా ఆయన చెప్పారు.

సెప్టెంబరులో హైద్రాబాదుకు ఆజాద్ రాక

సికింద్రాబాదు, ఆగస్టు 12: యూనియన్ విద్యామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్‌గారు సెప్టెంబరులో ఒకసారి హైదరాబాదుకు రావచ్చు. హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు స్వామీ రామానంద తీర్థగారు ఈ మధ్య ఢిల్లీవెళ్లినప్పుడు సంస్థానాని కొకసారి వచ్చిపొమ్మని ఆజాద్‌గారిని ఆహ్వానించారు.

ఈ సంస్థానానికి విలక్షణమైన సమస్యలను స్వయంగా పరిశీలించడానికి పార్లమెంటులోని కొందరు కాంగ్రెసు సభ్యులుకూడ అదే సెప్టెంబరులో హైద్రాబాదుకు వస్తారనికూడ తెలుస్తున్నది.

హైదరాబాదు, ఆగస్టు 12 ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కేంద్రానికి బదిలీచేసే విషయం పరిశీలించడానికై భారత ప్రభుత్వంవారు నియమించిన సంఘంపట్ల నిరసన తెలుపుటకై నల్లజండాలు ప్రదర్శనలు జరుగుతాయి.

మకోవాలో చైనా పోర్చుగల్ రాజీ

మకోవా, ఆగస్టు 11: పోర్చుగీసు బలగమయిన మకోవా చైనాలో రాజీ చేసుకొని పరిహారం పద్దు సంఘర్షణలను అంతం చేసిందని యుద్ధవిరమణ సంభాషణలలో మకోవాపక్షమున రాయబారాలు నడిపిన ఇద్దరు చైనీస్‌లు నేడు చెప్పారు. సంఘర్షణను యితరప్రదేశాలకు విస్తరింపజేసే ఉద్దేశ్యము ఉభయులకూ లేదని, కొద్దిరోజులలో తుది పరిష్కారం జరుగుతుందనీ వారు అన్నారు.

లాయ్ హెండర్సన్‌ను తొలగించాలని మొసాదిక్

టెహరాన్, ఆగస్టు 12: పర్షియాలో అమెరికా రాయబారిగావున్న లాయ్ హెండర్సన్‌ను అమెరికన్ ప్రభుత్వం స్వదేశానికి పిలిపించివేయాలని ప్రధాని మొసాదిక్ కోరినట్లు ఇక్కడ తెలియవచ్చింది. యు. పి. ఐ.

రేడియో

శుక్రవారం ఆగస్టు 15 వ తేదీ

విజయవాడ

ఉ॥ 7-0 తెలుగున వార్తలు 7-15 మద్రాసు (బి) వలె 7-30 మద్రాసు వలె 8-0 ఆంగ్లమున వార్తలు.

మ॥ 1-0 మద్రాసు (బి) వలె 1-30 మద్రాసు (బి) వలె 1-40 హిందీలో వార్తలు 1-50, తెలుగున వార్తలు 4-0 స్వాతంత్ర్య గీతాలు (రి).

సా॥ 5-30 కర్నాటకసంగీత చిన్నమాలా సాహిత్యం, వాగ్వైభవం 6-10 స్థానిక ప్రకటనలు జాతీయగీతం 6-20 చిత్రవాణి (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం పద్యోదయం వాటికరదన కౌటూరి వెంకటేశ్వరరావు 7-0 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం మన పుస్తకము (ప్రసంగం) ఎస్, వి. పి. పట్టాభి రామారావుగారు 7-30 సంగీతరూపక జనగణమన 7-45 పరిశ్రమపథము (పద్యపఠనము) విశ్వనాథ సత్యనారాయణ 8-0 వయొలిన్ క్వింటెట్ 8-30 ఎస్. వి. కాకాపాటి (గాత్రం) 9-0 ఆంగ్లమున వార్తలు 9-15 మద్రాసువలె 11-0 జనగణమన

మద్రాసు (ఎ)

ఉ॥ 7-0 వందేమాతరం 7-15 తమిళమున వార్తలు 7-30 ఉదయగానము 8-0 ఆంగ్లమున వార్తలు.

మ॥ 12-30 రామ్నాడ్ వి కృష్ణన్ 1-0 సుహేలామంజరి 1-30 తిరుమంజరి (రి) 1-40 హిందీలో వార్తలు 1-50 గానమంజరి (రి) 2-0 తమిళమున వార్తలు 3-10 మద్రాసు (బి) వలె 4 మద్రాసు (బి) వలె 4-30 పాశ్చాత్య సంగీతము (రి).

సా॥ 5-30 ఎస్. కె. వేణువు 6 ఆంగ్లమున వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6-15 టి. జ్ఞానాంబాళ్ (గాత్రం) 7 భారతదేశం 7-15 తమిళమున వార్తలు 7-30 పల్లవం (తమిళ రూపకం) కీ తమిళ శంకరశాస్త్రి వీణ 8 ఆంగ్లమున వార్తలు పాశ్చాత్య దివం కవర్నర్ (ప్రసంగం) 8-25 ఎ. ఐ. ఆర్. ఆర్ కెస్ట్రా 9-30 మద్రాసు (బి) వలె.

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వార్తలు 7-15 ఉదయగానము 7-30 తిరుచ్చివలె 8 మద్రాసు (ఎ) వలె

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మద్రాసు (ఎ) వలె 1 గీతమాలిక (రి) 1-30